ఈనాడు సంగారెడ్డి

శుక్రవారం 11 ఆగస్టు 2017 — 16 పేజీలు

ఆడబిడ్డల ఆత్మగౌరవ సమస్య



మరుగుదొడ్డి లేకుంటే అత్తారింటిలో అడుగు పెట్టనని చెప్పిన నవవధువు, వందశాతం నిర్మాణాలతో ఆదర్శంగా నిలుస్తున్న పల్లెల సంగతులు.... ఇలాంటి స్ఫూర్తిగాథలను ప్రతి పల్లెకూ చేర్చాలి. మరుగుదొడ్డి ఉపయోగించకుంటే కలిగే అనర్థాలు, వైద్యం కోసం వెచ్చించాల్సిన ఖర్చు తదితర విషయాలను చాలా స్పష్టంగా వారికి తెలియజేయాలి. తమ ఇంట్లోని ఆడవారు ఈ పనికోసం ఆరుబయటకు వెళ్లడమంటే ఆత్మగౌరవాన్ని చంపుకోవడమేననే సందేశాన్ని మరుగుదొడ్డి నిర్మించుకోని వారికి తెలియజేయాలి.

–ఆర్.స్వప్న, సీతారాంకుంట, కొండాపూర్

వారానికోసారి ప్రత్యేక తరగతి



నేటి బాలలే రేపటి పౌరులు అంటాం. అందుకే వారికి స్వచ్ఛతా పాఠాలు నేర్పాలి. ఇందుకోసం వారానికోసారి ప్రత్యేకంగా తరగతులను సైతం నిర్వహించాలి. ఆసమయంలో పాఠశాలతో పాటు గ్రామంలో ఉన్న పరిస్థితులు, అపరిశుభ్ర వాతావరణాన్ని పారదోలేందుకు ఏం చేయాలనే అంశాలపై చర్చించాలి. ఈ తరగతుల్లో గ్రామ పెద్దలనూ భాగస్వామ్యులను చేస్తే మరింత ప్రయోజనం ఉంటుంది. గ్రామంలోని మహిళా సంఘాల సమావేశాల్లోనూ ఈ విషయాలు మాట్లాడుకునేలా చూడాలి.

–సీహెచ్. బిందుమాధురి, ఆదర్శ పాఠశాల, వెలిమెల

గాంధీ వారసులం..
స్వచ్ఛ సైనికులం

- బహిరంగ మలమూత్ర విసర్జన రహిత జిల్లానే లక్ష్యం
- వ్యూహాలపై ఆలోచనలు పంచుకున్న విద్యార్థులు
- వ్యాసరచనలో అభిప్రాయాల వెల్లడి
- ఇక స్వచ్ఛ నమస్కారం చేస్తామని వెల్లడి



స్వచ్ఛ సంగారెడ్డిగా మారుస్తామంటూ విద్యార్థుల ప్రతిన

ఈనాడు, సంగారెడ్డి

సాంకేతిక అంశాల్లో మెరుగైన ప్రగతి సాధించినా ఇప్పటికీ కొన్ని విషయాల్లో మనం ఇంకా అట్టడుగునే ఉంటున్నాం. తీవ్ర అధ్వాన పరిస్థితుల మధ్యనే జీవనం సాగిస్తున్నాం. రోగాలు వస్తాయని తెలిసినా, వ్యాధులకు రూ.లక్షల్లో ఖర్చు పెట్టాల్సి ఉంటుందని గుర్తిస్తున్నా ఇప్పటికీ చాలా మంది మరుగుదొడ్డి నిర్మించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. కట్టుకున్న వాళ్లూ ఇంకా పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడం లేదు. ఇలాంటి వారి ఆలోచనా విధానాన్ని మార్చి తమవంతుగా తాము నివసించే గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకొని దాన్ని వాడేలా చూస్తామని విద్యార్థులు ప్రతినబూనారు. సంగారెడ్డి జిల్లాను బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా మార్చే అంశమై నిర్వహించిన వ్యాసరచన పోటీలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకున్నారు. వివిధ పాఠశాలల్లో చదువుతున్న 45 మంది విద్యార్థులు మరుగుదొడ్ల ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలంటే ఏం చేయాలనే విషయమై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఇలా చేశారు...

బహిరంగ మలమూత్ర విసర్జన రహిత జిల్లాగా సంగారెడ్డిని ప్రకటించాలంటే అందుకు ఏ వ్యూహం అనుసరించాలనే అంశమై అధికారులు గ్రామస్థాయిలో ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అందులో మంచి ఆలోచనలు ఇచ్చిన వారిలో మండలానికి 250 మందికి మళ్లీ పోటీలు పెట్టారు. వారిలో నుంచి జిల్లాస్థాయిలో 45 మందిని ఎంపిక చేసి సంగారెడ్డిలోని జిల్లా పరిపాలనా కార్యాలయం సమావేశ మందిరంలో వారికి బహిరంగ మలమూత్ర విసర్జనతో వచ్చే సమస్యల గురించి వివరించడంతోపాటు మరోసారి వారి నుంచి ఆలోచనలను స్వీకరించారు. ప్రతి విద్యార్థి చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట వచ్చిన ఉపాధ్యాయులూ విలువైన

...మిగతా 7లో

జిల్లాలో ఇదీ పరిస్థితి

- సంగారెడ్డి జిల్లాలో ప్రస్తుతం 46 శాతం ఇళ్లలో మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి.
- నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాల పరిధిలో చాలా తక్కువ మంది వీటిని నిర్మించుకున్నారు.
- వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వాటిని వాడకుండా ఉంటున్న వారి సంఖ్య కూడా ఎక్కువే ఉందని అధికారుల అంచనా.
- స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రతి మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 12 వేలు అందిస్తున్నారు.
- జిల్లాలో ఇందుకోసం ప్రస్తుతం రూ. 14 కోట్ల మేర నిధులు సిద్ధంగా ఉన్నాయి.
- 2018 మార్చిలోగా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత జిల్లాగా సంగారెడ్డిని ప్రకటించాలనేది లక్ష్యం.
- ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని వాడటంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో యునిసెఫ్ సంస్థ సంగారెడ్డి జిల్లాకు రూ. 66.50 లక్షలు అందించింది. ఈ నిధులతో అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు.

తెల్లకాగితాలపై రాసుకొని చేసుకున్న వ్యవసాయ భూముల క్రయవిక్రయాలకు చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అందుకు తగినట్లుగానే దరఖాస్తులను తీసుకోవడంతోపాటు వాటి పరిశీలన, విచారణ పూర్తి చేసిన అధికారులు పట్టాలు సిద్ధం చేశారు. మంత్రుల స్థాయి ప్రజాప్రతినిధులు మండలాల్లో పర్యటిస్తున్న సందర్భంగా అర్హులకు వాటిని పంపిణీ చేసేస్తున్నారు. అయితే... ఇప్పటికీ పూర్తిస్థాయిలో రైతులకు వీటిని అందించలేకపోయారు. స్థానిక ప్రజాప్రతినిధులు సమయం ఇవ్వకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఇవీ వివరాలు...

సమయమిస్తే..
పట్టా ఇచ్చేద్దాం!

ఈనాడు, సంగారెడ్డి



- ప్రజాప్రతినిధులను కోరుతున్న అధికారులు
- సాదాబైనామాలకు చట్టబద్ధత అంశంపై ఇదీ తీరు
- త్వరగా అందిస్తే రుణాలు తీసుకునేందుకు అవకాశం

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో సాదాబైనామాలను ఇప్పటికే రెవెన్యూ యంత్రాంగం అంతా సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు పట్టా మార్పిడి, 1-బీ, టైటిల్‌డీడ్, పట్టాదారు పాసుపుస్తకంతో సహా రైతుకు అధికారికంగా అందించాలని నిర్ణయించారు. నియోజకవర్గాల వారీగా స్థానిక ప్రజాప్రతినిధులు కొన్నిచోట్ల ఇప్పటికే అర్హులైన వారికి ఆయా ధ్రువపత్రాలను అందించారు. పూర్తిస్థాయిలో అందించకపోవడంతో అన్నదాతలకు ఆశించిన ప్రయోజనం దక్కడం లేదు. కొందరు ప్రజాప్రతినిధులు ఇందుకోసం సమయమిస్తున్నా పలుమార్లు కార్యక్రమాలు వాయిదా పడుతుండటంతో ఈ రెండు

...మిగతా 7లో

శ్యామల గంగ... బతుకునివ్వంగ!

ఆ భూముల్లో వర్షం వస్తేనే పంట లేదంటే తంటగా ఉండేది. ఏడాది సగం కంటే ఎక్కువ రోజులు వాటిని బీడుగా వదిలేసేవారు. అతివృష్టి, అనావృష్టి వంటి ఆటుపోట్లను ఎదుర్కొంటూ సేద్యం చేసుకునేవారు. మరోవైపు సమీపంలోని నల్లవాగులో నుంచి నీరంతా వృథాగా కిందికి సాగిపోయేది. ఆసమయంలో వాగుకు అడ్డంగా కట్ట నిర్మించడంతో పదమూడు గ్రామాల రైతుల జీవితాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. అందుకే ఈ జలాశయాన్ని శ్యామల గంగ అనే పేరుతోనూ పిలుస్తుంటారు. నల్లవాగు జలాశయం నిర్మించి రేపటికి 50 సంవత్సరాలు అవుతోంది. నాటి నుంచి జీవితాలు గాడిన పడుతున్న సమయంలో కాలువలు పాడవడంతో మళ్లీ పాత పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం...

న్యూస్‌టుడే, కల్హేర్

- నల్లవాగు జలాశయానికి రేపటికి యాభై ఏళ్లు
- కాలువలు బాగు చేస్తే మరింత ప్రయోజనం

మంజీర నదికి ఉపనది అయిన నల్లవాగు కర్ణాటక రాష్ట్రంలోని గుడుపల్లి గుట్టల్లో పుట్టి దేశాయ్‌వడ్‌గావ్-కంగ్టి మండలంలోని నాగూర్(బి) గ్రామాల మధ్యన తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. అక్కడి నుంచి మరిన్ని చిన్న వాగులతో కలిసి పెద్దగా మారుతుంది. దాంతో కల్హేర్ మండలం సుల్తానాబాద్ శివారులో నల్లవాగుపై నిజాంల కాలంలో చిన్న మత్తడిని నిర్మించారు. అందులో నిలువ ఉండే నీటిని ఆసరాగా చేసుకుని రెండు గ్రామాల్లో మాత్రం వంద ఎకరాల్లో పంటలు వేసుకునేవారు. మరిన్ని గ్రామాల ప్రజలకు మేలు చేసే లక్ష్యంతో 1965లో ఇదే మత్తడిని ఆధారంగా చేసుకుని నీటి ఉద్ధృతి అధికంగా ఉండే సుల్తానాబాద్ శివారులో మధ్య తరహా జలాశయం నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ. 98 లక్షలు ఖర్చుతో రెండేళ్ల కాలంలో పనులు పూర్తి చేశారు. పదమూడు గ్రామాలకు చెందిన మొత్తం 6,060 ఎకరాలకు సాగు నీటిని అందించాలని నిర్ణయించారు. కుడి కాలువను 22 కిలోమీటర్ల పొడవుతో నిర్మించారు. దాని పరిధిలో 4,100 ఎకరాల ఆయకట్టును నిర్దేశించారు. ఎడమ కాలువను 12 కిలోమీటర్ల పొడవున నిర్మించి 2,148 ఎకరాల ఆయకట్టును నిర్ధారించారు. పనులు పూర్తయిన తర్వాత 1967, ఆగస్టు 12వ తేదీని అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కాసుబ్రహ్మానందరెడ్డి, నాటి నీటి పారుదల శాఖ మంత్రి శీలం సిద్ధారెడ్డిలు కలిసి ఆయకట్టుకు తొలిసారి సాగునీటిని విడుదల చేశారు. నాటి నుంచి నీటిని ప్రతి ఏడాది సాగుకు వినియోగిస్తూ వచ్చారు. కాలక్రమంలో కాలువలు పాడవడంతో అనుకున్న లక్ష్యం నెరవేరలేదు. కాలువలు పటిష్టంగా లేకపోవడంతో జలాశయం సమీపంలోని గ్రామాల రైతులు మాత్రమే రెండు పంటలను సాగు చేసుకునేవారు. దాంతో 1984 సంవత్సరంలో మెదక్, నిజామాబాద్ జిల్లాల పాలనాధికారులు, ఎమ్మెల్యేలు, నీటి పారుదలశాఖ అధికారులు, రెండు జిల్లాల జడ్పీ అధ్యక్షులు కలిసి పోచారం అతిథి గృహంలో సమావేశమయ్యారు. జలాశయం పరిధిలోని మొత్తం ఆయకట్టును అయిదు

...మిగతా 7లో




నల్లవాగు జలాశయం

కొలువుల జాతర.. అభ్యర్థులు కళకళ

4వేల మంది యువతీ, యువకులు హాజరు ● 1,065 మందికి ఉద్యోగాలు



ఉద్యోగ మేళాకు హాజరైన యువకులు



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు అనూహ్య స్పందన వచ్చింది. పటాన్‌చెరు శివారు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో దాదాపు 8 గంటల పాటు నిర్వహించిన జాబ్‌మేళాలో 32 కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించాయి. యువతీ, యువకులు ధ్రువపత్రాలతో ముందుగానే చేరుకున్నారు. అక్కడే ఏర్పాటుచేసి నమోదు కేంద్రంలో అభ్యర్థులు తమ పేర్లను కేటగిరిగా నమోదు చేసుకున్నారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్‌మేళాను ప్రారంభించారు. ఏ విభాగంలో ఎన్నో నంబరు కౌంటర్‌కు వెళ్లాలో బయటే కరపత్రాలు అతికించడంతో వారు నేరుగా ఆ విభాగం వద్దే అభ్యర్థులు వేచి ఉన్నారు. అనంతరం కన్వెన్షన్ సెంటర్, దానిపక్కనే ఉన్న మరో హాలులో అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. నియోజకవర్గం నుంచే కాక జంటనగరాలు, జిల్లాల నుంచి కూడా అభ్యర్థులు ఈ ఉద్యోగమేళాకు హాజరయ్యారు. అయితే ఒకేసారి 4 వేల మందిని లోపలికి వదిలితే ఇబ్బంది నెలకొనే ఆస్కారం ఉందని సీఐ రామిరెడ్డి, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరెడ్డిలు కొద్ది మంది చొప్పున లోపలికి పంపారు. పదోతగతి నుంచి పీజీ వరకూ ఐటీఐ, బీటెక్, ఎంటెక్, డిప్లొమా అభ్యర్థులు పాల్గొన్నారు. దాదాపు 1065 మందికి ఉద్యోగాల లభించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ యువతీ, యువకులతో కన్వెన్షన్ సెంటర్ రద్దీగా మారింది. ఎస్సై సందీప్ ఇతర సిబ్బంది ఎటువంటి తోపులాట జరగకుండా ఉన్నతాధికారులు సూచనల మేరకు బందోబస్తు నిర్వహించారు.

పరిశ్రమలకు పెద్దపీటతోనే

–మహిపాల్‌రెడ్డి ఎమ్మెల్యే

తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు పెద్దపీట వేయటంతో ఈ ఉద్యోగాలు ఇచ్చేందుకు అవకాశం కల్గింది. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉద్యోగమేళాకు సంగారెడ్డి, హైదరాబాద్, నర్సాపూర్ ప్రాంతం నుంచి చాలామంది హాజరయ్యారు. వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి పరిశ్రమలకు పెద్దపీట వేసి టీఎస్ఐపాస్ విధానంలో అన్ని అనుమతులు సులభతరం చేశారు. పరిశ్రమలు నెలకొల్పడంతోనే ఉద్యోగాలు పెరిగి పారిశ్రామిక యాజమాన్యాలు యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఇక్కడకు హాజరయ్యారు.

చాలా మందికి కొలువులు ఇచ్చాం..

– రాములు, టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షులు

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహకారంతో జాబ్ మేళా నిర్వహించగలిగాం. కేసీఆర్ కలలు కన్న లక్ష్యం నెరవేర్చే దిశగా టీపీయూఎస్ ద్వారా కొన్ని జిల్లాలో అన్నిరంగాల వారికి జాబ్‌మేళాలు ఏర్పాటుచేసి ఉద్యోగాలు ఇప్పించాం. ఇక్కడకు వచ్చిన 32 కంపెనీలు ప్రతినిధులు అర్హులైన అభ్యర్థులకు ఎంపిక చేశారు. కేవలం సెక్యూరిటీ విభాగంలో చాలా ఉద్యోగాలకు ఎంపిక చేసేందుకు వచ్చారు.

ముందుగానే నెల జీతం ఇచ్చారు

– విజయ్‌కుమార్, సంగారెడ్డి

గతంలో వేరే పరిశ్రమలో చేసేవాడిని. ఇక్కడ జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని తెలిసి హాజరయ్యా. తొలుత ఇంతమందిని చూశాక నాకు కొలువు దొరకుతుందా? ఆందోళన కల్గింది. చివరకు నాకున్న అర్హత గుర్తించి సిగ్నోడ్ పరిశ్రమలో ఫిట్టర్‌గా పనిచేసేందుకు ఎంపిక చేశారు. నాకు ఒకనెలా జీతం కూడా ముందుగానే ఇచ్చారు. చాలా సంతోషంగా ఉంది.

ఎంపిక అవుతానని అనుకోలేదు

– అభిలాష్, సంగారెడ్డి

నేను డిగ్రీపూర్తిచేసి తొలిసారిగా ఉద్యోగమేళాకు హాజరయ్యాను. శుభగృహ హౌసింగ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మార్కెట్‌టింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగానికి ఎంపిక చేశారు. ఈ మేళా ద్వారా నాకు ఉద్యోగం దొరికింది. ఈ సంతోషాన్ని నాకుటుంబ సభ్యులకు వెంటనే చరవాణి ద్వారా ఫోన్‌చేసి చెప్పాను. నాకు చాలా ఆనందంగా ఉంది.

జాతీయ ఉపకార వేతనాలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

పెద్దశంకరంపేట: పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి జాతీయ ఉపకార వేతనాలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ అవనీష్‌రెడ్డి తెలిపారు. ఇటీవల ద్వితీయ సంవత్సరంలో బైపీసీ నుంచి 928 మార్కులు సాధించిన ఆర్. పూజశ్రీ, హెచ్‌ఈసీ నుంచి 823 మార్కులు సాధించిన ఎం. అంజయ్య ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. పీజీ వరకు వీరికి ప్రతి ఏడాది రూ. 10 వేల చొప్పున ఉపకార వేతనం లభించనుంది.

21న జంతర్‌మంతర్ వద్ద నిరసన



సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆదిరెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ: కేంద్ర, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ ఆందోళనలు చేపడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మల్లెపల్లి ఆదిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి తారకరామారావు అబద్ధపు ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి పదవికి రాజీనామా చేసి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. వామపక్షాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ అక్కసు వెళ్లగక్కడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16 నుంచి సెప్టెంబరు 30 వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో రాష్ట్ర స్థాయిలో బస్సు యాత్ర చేపడతామని తెలిపారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్ ఉంచాలని కోరుతూ ఈ నెల 21న దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్, నాయకులు బాల్‌రెడ్డి, వజీర్ బేగ్, తాజుద్దీన్, రహమాన్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములను కాపాడాలి

జోగిపేట: డాకూరు గ్రామంలో పేదల భూములకు రక్షణ కరవైందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం ఆరోపించారు. గురువారం జోగిపేటలో జరిగిన ఆ సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాకూరు గ్రామంలోని 12 ఎకరాల భూమి 43 మంది బీసీలు, ఎస్సీల పేరుపై ఉండేదన్నారు. తప్పుడు పత్రాలతో ఈ భూమిని ఇతరుల పేరుపైకి మార్చారన్నారు. ఉన్నతాధికారులు విచారణ చేసి పేదలకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు సంతోష్‌కుమార్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



పాలంలో బంధువుల రోదనలు

మనోహర్ మృతదేహం


మనూరు: పొలంలో బోరు వద్ద తెగిన విద్యుత్తు తీగలకు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై రైతు మృతి చెందిన దుర్ఘటన మండల పరిధిలోని డొవ్వూర్‌లో గురువారం చోటు చేసుకుంది. మనూరు ఎస్సై నాగేశ్వర్‌రావు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన మనోహర్(50) రోజు లాగే తన పొలం వద్ద చెరకు పంటకు నీరు వదలాలని వెళ్లారు. బోరు నడవకపోవడంతో విద్యుత్తుతీగలను సరి చూశారు. స్తంభం నుంచి బోరు మోటార్ వరకు ఉన్న తీగల్లో ఒకటి తెగిపోయింది. వాటికి వర్షంలో మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయి అక్కడికక్కడే మృతి చెందాడు. పక్క పొలంలో ఉన్న గ్రామస్థులు దీనిని గమనించి, వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. బంధువులు, కుటుంబ సభ్యులు పొలం వద్దకు చేరుకుని శోకంలో మునిగిపోయారు. అతనికి భార్య, ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. మృతదేహాన్ని ఖేడ్ ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. మనోహర్ కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఔటర్‌పై వాహనం ఢీకొని ఇద్దరి దుర్మరణం





జహీర్, సయ్యద్ షకీల్ మృతదేహాలు



ప్రమాదానికి గురైన కారు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: గుర్తుతెలియని భారీ వాహనం కారును ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు.. నగరంలోని తాడ్‌బన్‌లో నివాసం ఉంటున్న జహీర్ (30), కాలాపత్తార్‌కు చెందిన సయ్యద్ షకీల్ (32) మిత్రులు. ముత్తంగిలో ఔటర్‌కు ఆనుకొని ఉన్న ఓ హోటల్ వద్ద పాన్ షాపు నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి ఇద్దరూ కలిసి కారులో ముత్తంగి జంక్షన్ నుంచి ఔటర్ ఎక్కారు. అక్కడి నుంచి శంషాబాద్ వైపు వెళుతుండగా. వెలిమెల గ్రామం వద్ద గుర్తుతెలియని భారీ వాహనం వీరి కారును వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు.

సీఎం సభకు వెళ్తున్న వాహనానికి ప్రమాదం

మనోహరాబాద్: ముఖ్యమంత్రి సభకు వెళ్తున్న ఓ వాహనం రహదారి పక్కన ఢీకొని ధ్వంసం కాగా వాహనంలో ఉన్న కార్యకర్తలు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటన మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి రోడ్డు వంతెనపై గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. పోచంపాడ్‌లో జరుగుతున్న ముఖ్యమంత్రి సభకు వెళ్లేందుకు హైదరాబాద్ నుంచి ఆరుగురు తెరాస కార్యకర్తలు ఓ వాహనంలో వెళ్తున్నారు. జీడిపల్లి వద్దకు రాగానే రోడ్డు వంతెనపై వాహనం అదుపుతప్పి పక్కనున్న ఇనుపకడ్డీలను ఢీకొట్టింది. ప్రమాదంలో వాహనం ముందు భాగం ధ్వంసం కాగా కార్యకర్తలు స్వల్పగాయాలతో బయటపడ్డారు. వీరిని మరో వాహనంలో చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

ద్విచక్ర వాహనంపై నుంచి జారిపడి వృద్ధురాలి మృతి

బెజ్జంకి, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనంపై నుంచి జారి కిందపడి తీవ్ర గాయాలతో వృద్ధురాలు ఆస్పత్రిలో మృతిచెందారు. హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ సమాచారం ప్రకారం గూడెం గ్రామానికి చెందిన నారెడ్డి అనసూయ (60) గ్రామంలో కొన్నేళ్లుగా కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. కిరాణా సామగ్రి నిమిత్తం బుధవారం బెజ్జంకికి వచ్చిన అనసూయ సమయానికి బస్సు లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన దొంతి కనుకయ్య ద్విచక్ర వాహనంపై సాయంత్రం తిరుగు పయనమైంది. స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహం సమీపంలోకి చేరుకోగానే కిరాణా సామగ్రి సంచి కింద పడిపోతుందని పట్టుకునేందుకు ప్రయత్నించిన అనసూయ ప్రమాదవశాత్తు జారి కిందపడింది. తల, చేతికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతిచెందారు. ఆమె భర్త గతంలో మృతిచెందగా మానసిక వికలాంగురాలైన కూతురు ఉంది. మేనల్లుడు సంతోష్‌రెడ్డి గురువారం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్లు మల్లేశ్వర్ తెలిపారు.

- పాలనాధికారి ప్రత్యేక చొరవ
- నిధుల కేటాయింపుతో ఆధునికీకరణ
- 230 రకాల ప్రయోగాలకు అవకాశం
- ఆరుగురు ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం

సైన్స్ (విజ్ఞాన) కేంద్రం ఇప్పటి వరకు పేరుకే పరిమితమైంది. ఐదేళ్లుగా ఇక్కడ ఈ కేంద్రం ఉన్నప్పటికీ.. నిధులు లేకపోవడం.. సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించక పోవడంతో ఎప్పుడూ తాళం వేసి దర్శనమిచ్చేది. ఈ ఏడాది ఫిబ్రవరిలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా సైన్స్ కేంద్రాన్ని చూసిన జిల్లా పాలనాధికారి మాణిక్కరాజ్ ఆవేదన చెందారు. అక్కడే ఉన్న అధికారులు.. గత పాలనాధికారి రోనాల్డ్‌రోస్ నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేయడంతో అప్పటికప్పుడే పాలనాధికారి ప్రత్యేక నిధుల నుంచి రూ.4.30 లక్షలు కేటాయించారు. వెంటనే నిధులు విడుదల చేయడంతో పాత డీఆర్‌డీఏలో ఉన్న సైన్స్ కేంద్రాన్ని పూర్తిగా ఆధునికీకరించారు. శుక్రవారం జిల్లా పాలనాధికారి చేతుల మీదుగా సైన్స్ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



వైజ్ఞానిక ప్రయోగం (పాతచిత్రం)

సైన్స్ కేంద్రం.. పునరుజ్జీవం..!

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి డీఆర్‌డీఏ కార్యాలయ భవనంలో జిల్లా సైన్స్ కేంద్రం ఉంది. జిల్లా గత పాలనాధికారి రోనాల్డ్‌రోస్ ఈ కేంద్రం ఆధునికీకరణకు రూ. 8.30 లక్షలను మంజూరు చేశారు. ఆయన జిల్లా నుంచి బదిలీ కావడంతో ఆ నిధుల బాధ్యతను ప్రస్తుత పాలనాధికారి మాణిక్కరాజ్ తీసుకున్నారు. ఫిబ్రవరిలో రూ. 4. 30 లక్షలు విడుదల చేశారు. ఈ నిధులతో భవనానికి మరమ్మతులు చేయించారు. 230 రకాల ప్రయోగాలు చేసేందుకు వీలుగా ప్రయోగాల పరికరాలు, ఇందుకు అవసరమైన రసాయనాలను తెప్పించారు. పాతవి వినియోగంలోకి వచ్చేలా తీర్చిదిద్దారు. జిల్లాలో నిష్ణాతులైన ఆరుగురు సైన్స్ ఉపాధ్యాయులు వారం రోజుల నుంచి ఆధునికీకరణలో భాగస్వాములయ్యారు. ఇక్కడ అన్ని రకాల ప్రయోగాలు చేసేందుకు అనువుగా పరికరాలు సిద్ధంగా ఉంచారు. భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలతో పాటు సాంఘిక శాస్త్రానికి సంబంధించిన అంశాలు కూడా అందుబాటులో ఉండటం ఇక్కడి విశేషం.

రోజుకు వంద మందికి అవకాశం

ఇక్కడ ప్రతి రోజు వంద మంది విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రయోగాలు చేసే అవకాశం ఉంది. ఇందుకు అనుగుణంగా ప్రత్యేక గదుల్లో సైన్స్ ప్రయోగాలకు పరికరాలను అమర్చారు. నిష్ణాతులైన సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో నేరుగా విద్యార్థులే ప్రయోగాలు చేసి.. నేర్చుకునేలా అన్ని వసతులు సమకూర్చారు. జిల్లా పాలనాధికారి ప్రారంభించిన తరువాత ఈ నెల 16వ తేదీ నుంచి ఇక్కడికి విద్యార్థులను తీసుకువచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ముఖ్యంగా ప్రభుత్వ, జడ్పీ, కస్తూర్బా, ఆదర్శ, గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉపయోగపడేలా చూస్తున్నారు. విద్యార్థులు ప్రయోగాలు చేయడమే కాకుండా సైన్స్ సెమినార్ నిర్వహించేందుకు తెర (డిజిటల్ బోర్డు)ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా సైన్స్‌కు సంబంధించిన విషయాలు తెలుసుకునే అవకాశం ఉంది.



సంగారెడ్డిలోని జిల్లా సైన్స్ కేంద్రం

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు

ప్రాథమిక	1250
ప్రాథమికోన్నత	199
ఉన్నత	203
ఎయిడెడ్	2
కస్తూర్బా	17
ఆదర్శ	10
సాంఘిక సంక్షేమ గురుకులాలు	10
బీసీ గురుకులాలు	5
మైనార్టీ గురుకులాలు	6
ప్రైవేట్ పాఠశాలలు	375

ప్రైవేటుకు దీటుగా మార్చాలని..

జిల్లాలో సైన్స్ సెమినార్, సైన్స్ కాంగ్రెస్, వైజ్ఞానిక ప్రదర్శనల కోసం గతంలో ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించే వారు. ఇక నుంచి ఈ కార్యక్రమాలన్నీ జిల్లా సైన్స్ కేంద్రంలోనే నిర్వహించనున్నారు. ఈ కేంద్రాన్ని పూర్తిగా ఆధునికీకరించడంతో విద్యాశాఖ చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలు ఇక్కడే నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇక్కడ నిర్వహిస్తే సైన్స్ కేంద్రం విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుంది.

సీసీఈ విధానానికి ఊతం

విద్యార్థుల బట్టీపట్టే విధానానికి స్వస్తి పలకాలని విద్యాశాఖ ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా గత మూడేళ్ల నుంచి సమగ్ర నిరంతర మూల్యాంకణం (సీసీఈ) విధానాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేస్తోంది. మార్కుల విధానం కాకుండా గ్రేడింగ్ ఆధారంగా విద్యార్థి చదువును పరీక్షిస్తున్నారు. దీంతో పాటు జిల్లా పాలనాధికారి గణితం, సామాన్య శాస్త్రాలకు సంబంధించి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి గ్రేడింగ్ ఇస్తున్నారు. ఇలాంటి వాటిలో మంచి ఫలితాలు సాధించేందుకు తాజాగా ఏర్పాటు చేస్తున్న సైన్స్ కేంద్రం ఉపయోగపడనుంది. 6వ తరగతి నుంచి పూర్తిగా సీసీఈ విధానం అమలైతే పదో తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారు.



ప్రయోగాల పరికరాలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు ఉపయోగపడేలా..

– ఐ.విజయకుమారి, జిల్లా విద్యాధికారిణి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడంతో పాటు.. వారిలో శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించాలనేది విద్యాశాఖ లక్ష్యం.. కేవలం పుస్తకాల్లోని పరిజ్ఞానంతో మాత్రమే ఇది సాధ్యం కాదు.. చదివిన విషయాన్ని ప్రయోగాత్మకంగా చేసినప్పుడే విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన సాధిస్తారు. సైన్స్ కేంద్రం ఆధునికీకరణకు జిల్లా పాలనాధికారి ప్రత్యేక చొరవ చూపారు. ఆయన ఇచ్చిన నిధులతోనే ఇక్కడ అన్ని వసతులు సమకూర్చాం. విద్యార్థులకు ఉపయోగపడేలా కేంద్రాన్ని తీర్చిదిద్దుతాం.



అందుబాటులో ఉన్న సైన్స్ పరికరాలు

ప్రయోగాలకు దోహదం

– వెంకటేశం, భౌతిక, రసాయనశాస్త్రం ఉపాధ్యాయుడు, జడ్పీహెచ్‌ఎస్, పుల్కల్



విద్యార్థులకు ఇప్పటి వరకు ప్రయోగాలు చేసుకునేందుకు అనువైన కేంద్రం ఉండేది కాదు. సైన్స్ కేంద్రం ఆధునికీకరణతో విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. అందుబాటులో ఉన్న వనరులతోనే రెండేళ్ల క్రితం మా పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్‌కు వెళ్లాడు. ఈ కేంద్రం వినియోగంలోకి వస్తే ఎందరో విద్యార్థులు జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాణిస్తారు. నిరంతరం ఇక్కడ సెమినార్లు, ప్రయోగాలు నిర్వహించేలా అధికారులు చొరవ చూపాలి.

నిరంతరం కొనసాగాలి


– రామకృష్ణయ్య, జీవశాస్త్రం ఉపాధ్యాయుడు, జడ్పీహెచ్‌ఎస్, లోనికలాన్



ఇక్కడ సైన్స్‌కు సంబంధించి అనేక రకాల ప్రయోగాలను పరిశీలించవచ్చు. కాంతి వక్రీభవనాన్ని ప్రయోగాత్మకంగా చేసేందుకు పరికరాలు ఉన్నాయి. ఇలాంటివి చాలా రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో ప్రయోగ పరికరాలు ఉన్నా. . అనుకూలంగా గదులు లేకపోవడంతో సమస్యగా మారింది. ఇక్కడ నిరంతరం పరిశోధనలు, ప్రయోగాలు జరగాలి.

సైన్స్ సెమినార్లతో అవగాహన

– ఎం.రమేష్, భౌతిక, రసాయనశాస్త్రం ఉపాధ్యాయుడు, జడ్పీహెచ్‌ఎస్, ముత్తంగి



విద్యార్థులు ఇప్పటి వరకు పుస్తకాలకే పరిమితం అయ్యేవారు. సైన్స్ సెమినార్లలో పాల్గొనడం వల్ల వారికి విజ్ఞాన శాస్త్రపరంగా అవగాహన పెరుగుతుంది. డిజిటల్ బోధన ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయి. ప్రయోగాలు చేస్తూ.. అదే అంశంపై సెమినార్లలో పాల్గొనడం వల్ల సులభంగా విద్యార్థులు నేర్చుకుంటారు.

గణిత మెలకువలు నేర్చుకోవచ్చు

– ప్రభాకర్, గణితం ఉపాధ్యాయుడు, జడ్పీహెచ్‌ఎస్, భానూరు



గణిత పాఠ్యాంశాలు కఠినమైనవని విద్యార్థులు అనుకుంటారు. కొన్ని మెలకువలు నేర్చుకుంటే అన్నింటి కంటే గణితమే సులభంగా అవగతమవుతుంది. ఇక్కడ సైన్స్‌తో పాటు గణితానికి సంబంధించిన మెలకువల వివరాలు అందుబాటులో ఉంటాయి. త్రికోణమితి, ఫైనో మీటర్, పైథాగరస్ సిద్ధాంతం.. తదితర అంశాలపై సులువుగా అవగాహన పెంచుకోవచ్చు.

కొనసాగుతున్న ఓటర్ల సవరణ

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు, రామచంద్రాపురం మండల గ్రామాల్లో ఇంటింటికీ బీఎల్‌ఓలు వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు ఇళ్లల్లో ప్రస్తుతం ఉంటున్న వారి పేర్లు మాత్రమే ఉంచుతున్నారు. లేని వారివి తొలగిస్తున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అటు తహసీల్దార్‌లు ఇచ్చిన సూచనలకు అనుగుణంగా జాబితాలు రూపొందిస్తున్నారు.

పటాన్‌చెరు



హలో ఈనాడు

సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్ నంబర్లు

పటాన్‌చెరు	: 8008573228
పటాన్‌చెరు అర్బన్	: 8008573229
రామచంద్రాపురం	: 7093981590
జిన్నారం	: 8008573231
గుమ్మడిదల	: 8008573232

న్యూస్‌టుడే, పటాన్‌చెరు అర్బన్:

సమస్య: పటాన్‌చెరు జేపీకాలనీలో వర్షపునీరు రోడ్డుపై నిలిచిపోతుంది. **–రాము, జేపీ కాలనీ**

సమాధానం: వర్షపునీరు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **–సైదుల్‌రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు**

సమస్య: పటాన్‌చెరు పట్టణంలో విద్యుత్తు అంతరాయంతో ఇబ్బందులు పడుతున్నాం. **–వినయ్, పటాన్‌చెరు**

సమాధానం: బుధవారం సాయంత్రం చిన్న ఇబ్బంది నెలకొంది. మామూలుగా అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నాం. **–అశోక్, విద్యుత్తు ఏఈ**

సమస్య: పటాన్‌చెరు జాతీయరహదారి పక్కన సర్వీసురహదారిపై వాహనాలు నిలిపి మరమ్మతులు చేస్తున్నారు. **–ముజాయిద్, పటాన్‌చెరు**

సమాధానం: వాటిని తొలగించేలా చూడాలని ట్రాఫిక్ సిబ్బందికి సూచిస్తాం. **–శ్రీనివాసనాయుడు, ట్రాఫిక్ సీఐ**

ఎన్నాళ్లీ నిరీక్షణ!

● పెండింగ్‌లోనే జీఓ 58, 59 అర్జీలు ● ఐడీఏ బొల్లారంలోనే 650 కుటుంబాలు

న్యూస్‌టుడే, జిన్నారం

జీఓ 58, 59 దరఖాస్తులకు మోక్షం దక్కడం లేదు. ఈ ప్రక్రియను అధికారులు సాగదీస్తున్నారు. రెండేళ్ల నుంచి ఇదిగో, అదిగో అనటమే కానీ క్రమబద్ధీకరణకు ముగింపు ఉండటం లేదు. దీంతో అసలు సమస్యకు పరిష్కారం ఉందా? లేదా? అని నిరుపేదలు ఆందోళనకు గురౌతున్నారు. ప్రతి మండల సభలోనూ, ఐడీఏ బొల్లారంలో జరిగే మంత్రి, ఎమ్మెల్యే స్థాయి సమావేశాల్లో గృహాల క్రమబద్ధీకరణ అంశమే ప్రధానంగా చర్చకు వస్తోంది. అయితే ఇప్పటికే రెవెన్యూ పరిధిలోని కొన్ని దరఖాస్తులకు మోక్షం లభించింది. ఇంకొన్ని క్రమబద్ధీకరణ ప్రక్రియలో ఉన్నాయి. కాగా హెచ్‌ఎండీఏ భూముల్లోని దరఖాస్తుదారుల పరిస్థితిని తేల్చటానికి హెచ్‌ఎండీఏ- రెవెన్యూ శాఖల అధికారుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి. కానీ ఆ దిశగా అడుగులు పడటం లేదు.

వందల కుటుంబాలు..

హెచ్‌ఎండీఏ పరిధిలో 650 మంది తమ గృహాలను క్రమబద్ధీకరించాలని రెండేళ్ల క్రితమే 58, 59 జీఓల కింద దరఖాస్తు చేశారు. ఇందులో 58 జీఓ కింద ఉచితంగా క్రమబద్ధీకరించాలని 350 మంది, మార్కెట్ ధర ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని 300 మంది అర్జీలు పెట్టుకున్నారు. ఈ దరఖాస్తులను ఇంటింటికీ వెళ్లి రెవెన్యూ బృందాలు పరిశీలించాయి. సర్వే, విచారణ పూర్తయి



ఐడీఏ బొల్లారంలోని హెచ్‌ఎండీఏ పరిధి గృహాలు



సర్వేను పర్యవేక్షిస్తున్న సంగారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి

మూడు నెలలు దాటింది. రెవెన్యూ అధికారులు నేరుగా క్రమబద్ధీకరించటానికి హెచ్‌ఎండీఏ నిబంధనలు అడ్డొస్తాయి. అందుకే ఆ శాఖ అధికారులతో పాలనాధికారి వద్ద ఓ సమావేశం ఏర్పాటు చేయాలి. దీంతో సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. కానీ ఎంతకూ అధికారులు ఆ దిశగా అడుగులు వేయటం లేదు.

నిరుపేదలు, కార్మికులే...

హెచ్‌ఎండీఏ పరిధిలో ఒక్క ఐడీఏ బొల్లారం నుంచే దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ పరిశ్రమలు ఉండటం వల్ల ఎక్కువగా కార్మిక కుటుంబాలు, నిరుపేదలే ఆయా భూముల్లో ఇళ్లు నిర్మించుకున్నారు. అందుకే ఎక్కువ మంది ఉచితంగా క్రమబద్ధీకరించాలని 58 జీఓ కింద దరఖాస్తు చేశారు. ఇక ఆర్థికంగా కాస్త మెరుగ్గా ఉన్న కార్మికులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి స్థిరపడిన వారు 59 జీఓ కింద దరఖాస్తు చేశారు. డబ్బులు చెల్లించిన వారు చాలా వరకు అప్పులు చేసిన వారే కనిపిస్తారు. సమస్య పరిష్కారం అవుతుందా? లేదా అనేది తెలుసుకునేందుకు కార్యాలయాల చుట్టూ, నాయకుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న వారే ఎక్కువగా ఉన్నారు.

నివేదిక ఇచ్చాం...

–శివకుమార్, తహసీల్దార్, జిన్నారం

ఇప్పటికే సర్వే చేసి నివేదికను ఉన్నతాధికారులకు ఇచ్చాం. హెచ్‌ఎండీఏ- రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా విచారణ చేసి సమావేశం నిర్వహించాల్సి ఉంది. త్వరలో ఆ ప్రక్రియ పూర్తి కావచ్చు.

కూరగాయల ధరలు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: దోసకాయ రూ. 40, దొండకాయ 30, బంగాళదుంప 20, చామదుంప 40, టమాట 50, బెంగళూరువంకాయ 20, వంకాయ 40, తెల్లవంకాయ 40, క్యాబేజి(ఒకటి)25, క్యాలిఫ్లవర్(ఒకటి) 30, గోకరకాయ 40, క్యాప్సికం 50, పచ్చిమిర్చి 60, బెండకాయ 40, కాకరకాయ 40, చిక్కుడుకాయ 40, బీరకాయ 40, కీర 30, క్యారెట్ 60, బొబ్బరికాయ 40, బీన్స్ 60, సొరకాయ 20, బీట్‌రూట్ 30, నిమ్మకాయలు(6) రూ. 10, మునగకాడలు(5) రూ. 20

ఆర్టీసీ బస్సుల సమయాలు



పటాన్‌చెరు అర్బన్: (భెల్ కీర్తీ మహల్ నుండి ప్రధాన పట్టణాలకు బయలుదేరు బస్సుల సమయాలు)

భెల్–బెంగళూరు : 17.45, భెల్-విజయవాడ : 03.30, 06.00, 08.00, 21.30, భెల్-వైజాగ్ : 11.40, భెల్-గుంటూరు : 21.45, భెల్-పులివెందుల :19.45

ఎంఎంటీఎస్ సమయాలు



పటాన్‌చెరు అర్బన్: (ఆదివారం రోజు వేళల్లో మార్పులు తప్పనిసరి)

లింగంపల్లి నుంచి ఫలక్‌నూమా: 4.25, 05.55, 6.30, 7.05, 7.45, 8.23, 9.00, 9.25, 10.05, 10.45, 11.30, 12.00, 12.40, 13.10, 13.20, 14.30, 14.50, 15.45, 16.08, 16.25, 17.05, 17.35, 18.10, 18.35, 19.15, 19.38, 20.20, 20.45, 21.10, 21.45, 22.25 (చివరిది సికింద్రాబాద్ వరకూ మాత్రమే)

లింగంపల్లి నుంచి హైదరాబాద్ : 5.25, 5.50, 6.38, 7.20, 8.00, 8.43, 9.19, 9.55, 10.29, 11.05, 11.48, 12.30, 13.05, 15.00, 16.13, 17.15, 18.09, 18.40, 19.01, 19.55, 21.00, 21.55, 22.45

భారీ వర్షం

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు, రామచంద్రాపురం మండలంలోని గ్రామాల్లో గురువారం సాయంత్రం జోరుగా వర్షం కురిసింది. మేఘాలు కమ్మి చీకటిమయంగా మారిన తరువాత ఒక్కసారిగా వర్షం ప్రారంభమైంది అరగంట పాటు వర్షం పడింది. దీంతో స్థానికులు బయటకు వెళ్లలేకపోయారు. కాలనీలు జలమయంగా మారాయి.

పుస్తె మెట్టల బహుకరణ

కిష్టాయపల్లి, జిన్నారం: నిరుపేద ఇంట శుభకార్యానికి జిన్నారం మండలం కిష్టాయపల్లికి చెందిన పుల్లిగిల్ల ఫౌండేషన్ సాయం అందించింది. మండల శివారులోని రొయ్యపల్లికి చెందిన వడ్ల సత్యనారాయణ, అమృతల కూతురు సౌజన్య వివాహానికి ఫౌండేషన్ ఛైర్మన్ పి.ప్రకాశంచారి పుస్తెమెట్టలు అందించారు. ఈ మేరకు కొంత నగదును అందించారు.

ట్రాఫిక్‌ను నియంత్రించాలి

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: రామచంద్రాపురం నాగుళ్లమ్మ ఆలయం వద్ద నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులు జరుగుతున్నందున వాహనాల రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయి. నిత్యం ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఉదయం సమయంలో ఒకేసారి భారీ వాహనాల రాకపోకలు ఎక్కువగా జరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని స్థానికులు కోరారు.

అక్రమ నీటిట్యాంకర్లపై చర్యలు ఏవీ?

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: పంటపొలాలకు నీరు అందించాల్సిన బోర్లు అక్రమ నీటి వ్యాపారానికి అనువుగా మారుతున్నాయని వైకాపా నియోజకవర్గ కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. పరిశ్రమలకు అక్రమంగా నీటిని సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. పెద్దఎత్తున రాయితీపై సరఫరా అవుతున్న విద్యుత్తు చౌర్యానికి గురవుతోందని వివరించారు. తక్షణం అక్రమ నీటి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పటాన్‌చెరు, జిన్నారం, అమీన్‌పూర్, గుమ్మడిదల మండల గ్రామాల్లో ఎక్కువగా వ్యాపారం జరుగుతోందని వివరించారు.

ఒప్పంద కార్మికులకు అన్యాయం చేస్తే ఆందోళన

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: ఒప్పంద కార్మికులకు అన్యాయం చేస్తే తీవ్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు గురువారం పటాన్‌చెరు మండలం భానూరు గ్రామం బీడీఎల్ పరిశ్రమ ఎదుట రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ సంవత్సరం జనవరి 19న కేంద్రప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అమలు చేయాలని కోరారు. గ్రేటర్‌కు 15 కిలోమీటర్లలోపు ఉన్న కేంద్రప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు ఏ గ్రేడు ప్రకారం జీతాలు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. దాన్ని అమలు చేయడంలో అధికారులు తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌గుప్తా, నరేందర్‌రెడ్డి, రవీందర్, రాజన్‌సింగ్, కుమార్, సుధాకర్, ప్రదీప్, శ్రీనివాస్, పుణ్యవతి, తేజవతి, కల్యాణి, సుజాత, దేవేందర్‌గౌడ్, బాబూరాజుగౌడ్, శ్రీనివాస్‌గుప్తా, ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యాబోధన

ఐడీఏ బొల్లారం, జిన్నారం: ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఉత్తమ విద్యా బోధన చేస్తున్నారని ఐడీఏ బొల్లారం సాయి లైఫ్ సైన్స్ పరిశ్రమ డైరెక్టర్ బీఆర్‌కె రాజు అన్నారు. గురువారం జిన్నారం మండలం ఐడీఏ బొల్లారం పరిధిలోని బీసీ కాలనీలో ప్రాథమికపాఠశాలలో పరిశ్రమ రూ. 2.4లక్షలతో నిర్మించిన శౌచాలయాలను, నీటి వసతి సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి గత ఏడాది నుంచి పలు రకాల సాయం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా సహకారం అందిస్తామని అన్నారు. మాజీ జడ్పీటీసీ కె బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి పరిశ్రమలు ఎంత తోడ్పాటును అందిస్తే అంత మంచిదని అన్నారు. కార్యక్రమంలో తెరాస ముఖ్యనాయకుడు విచంద్రారెడ్డి, పాఠశాల హెచ్‌ఎం శశిధర్, ఉప సర్పంచి వేణుపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు యాదగిరి, బీరప్ప వార్డు సభ్యులు కృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

డిగ్రీకళాశాలలో స్వచ్ఛభారత్

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: స్వచ్ఛతా వారోత్సవాల సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రాంగణంలో విద్యార్థులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. స్వచ్ఛతా వారోత్సవాలు ఈ నెల 1 నుంచి 15 వరకూ నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా ప్రతి రోజూ స్వచ్ఛతకు సంబంధించి ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీఓ ప్రణీత, ఉపాధ్యాయబృందం యోగిబాబు, సుమంత, సైదమ్మ, అనుపమ పాల్గొన్నారు.

టీమాస్ ఆవిర్భావ సభ విజయవంతానికి పిలుపు

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక (టీమాస్) ఆవిర్భావసభను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటరాజం అన్నారు. ఈ మేరకు గురువారం రామచంద్రాపురంలో గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 13న సంగారెడ్డిలో సభ ఉంటుందని వివరించారు. అన్ని వర్గాలవారు సభకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో పెంటయ్య, సాయికుమార్, శ్రీనివాస్, గంగాధర్, నారాయణ, పుష్పమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలి

గడ్డపోతారం, జిన్నారం: ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని తెదేపా మండల అధ్యక్షుడు ఎంపీ అశోక్ అన్నారు. గురువారం జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని సరాక పరిశ్రమ వద్ద రేణుకా మాత హమాలీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరిశ్రమల యాజమాన్యాలు కార్మికులతో సమానంగా హమాలీలకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. చాలా వరకు స్థానికులే సమస్యను సీరియస్‌గా పరిగణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి ప్రకాశంచారి, భాజపా మండల అధ్యక్షుడు మద్దూరి లక్ష్మన్‌రావు, హమాలీ సంఘం నేతలు జితేందర్, చంద్రయ్య, ఎం వీరాస్వామి, ఎల్లయ్య పాల్గొన్నారు.

పటాన్‌చెరు

వినాయక ఘాట్ నిర్మాణం

పటాన్‌చెరు అర్బన్: పటాన్‌చెరు సాకిచెరువు వద్ద వినాయక ఘాట్ నిర్మిస్తామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. సాకిచెరువు ఒడ్డున ఘాట్‌కు కార్పొరేటర్ శంకర్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. భక్తులకు అనువుగా ఉండేందుకు గ్రేటర్ అధికారులు ఈ ఘాట్ నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. వినాయక ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ నీటిపారుదల ఏఈ శేషగిరిరావు పాల్గొన్నారు.



శంభుని కుంట.. కాలుష్యంతో తంట!

● గుర్రపుడెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిన చెరువు ● ఆందోళనలో స్థానికులు

న్యూస్‌టుడే, అమీన్‌పూర్

పరిసరాలు ఆహ్లాదకరంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారు. కానీ జనావాసాల మధ్యలో ఉన్న ఓ చెరువును పరిశుభ్రంగా ఉంచకపోవడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని బీరంగూడ శంభుని కుంటలోకి పూర్తిగా మురుగు నీరు చేరుతుంది. దాంతో చెరువు చుట్టు ప్రక్కల ఉన్న జనవాసాల్లోకి దుర్వాసనలు, దోమలు వస్తున్నాయి. చిన్న పిల్లలు, పెద్దవారు రోగాల పాలవుతున్నారు. చెరువును కాపాడి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

బీరంగూడలో ఉన్న శంభుని కుంట 20 ఏళ్ల క్రితం స్వచ్ఛమైన నీటితో పచ్చటి పంట పొలాలతో ఎంతో ఆహ్లాదాన్ని పెంచేంది. కాలం గడుస్తున్న కొద్దీ పొలాలు జనవాసాలుగా మారాయి. చెరువు చుట్టూ పలు కాలనీలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు వెలిశాయి. కాలనీలు ఏర్పడటంతో శంభుని కుంట ఎగువ భాగాన ఉన్న ఆయా కాలనీ నుంచి మురుగు నీరు ఈ చెరువులోనే కలుస్తుంది. మురుగు నీరు కలవడంతో చెరువులో ఉన్న స్వచ్ఛమైన నీరంతా కలుషితమైపోయింది. ఇళ్లలో వచ్చే చెత్తను కూడా చెరువులో పారబోస్తున్నారు. దాంతో పరిసరాలంతా భరించలేనంతగా వాసనలు వస్తున్నాయి. బీరంగూడ కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారికి ఇరువైపులా చెరువు ఉండటంతో ఆహ్లాదకరంగా కనిపించాల్సిన చెరువు చెత్తాచెదారంగా కనిపిస్తుంది. మురుగునీటి కారణంగా దోమలు పెరిగి పోయాయి. స్థానికంగా ఉండే చిన్నారులు, పెద్దలు మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల బారిన పడుతున్నారు. పక్కనే ఉన్న పాఠశాల విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో విషపురుగులు, కీటకాలు ఇళ్లలోకి వచ్చి చేరుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ చెరువుకు సమీపంలోనే పంచాయతీ కార్యాలయం, తహసీల్దారు కార్యాలయాలు ఉన్నాయి. నిత్యం అధికారులు, వేలాది మంది ఉద్యోగులు ప్రజలు ఈ చెరువును చూసుకుంటూ వెళ్తున్నారు.



గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితమైన శంభుని కుంట



చెరువులో పారబోసిన చెత్త

చెరువును బాగుచేయాలి

–భాస్కర్‌రెడ్డి, స్థానిక వార్డు సభ్యుడు

శంభుని కుంటలో మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకుని చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేస్తే బాగుంటుంది. గతంలో అనేక మార్లు అధికారులకు వినతి పత్రాలు కూడా సమర్పించాం. రానున్న వినాయక చవితి, బతుకమ్మ పండగలను దృష్టిలో ఉంచుకుని చెరువును తక్షణమే బాగుచేయాలి.

చర్యలు తీసుకుంటున్నాం

–శ్రీనివాస్‌రావు, పంచాయతీ కార్యదర్శి అమీన్‌పూర్

రాబోయే పండగలను దృష్టిలో ఉంచుకుని శంభుని కుంటలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రెండు రోజుల్లో పూర్తిగా చెత్తను తొలగిస్తాం. తిరిగి ఇక్కడ చెత్తను వేసేవారిపై చర్యలు తీసుకుంటాం. చెరువును పర్యాటక కేంద్రంగా చేసేందుకు ఉన్నతాధికారులను కోరుతాం.

ఇంటింటా మొక్కలు నాటాలి

సోలక్‌పల్లి, జిన్నారం : ప్రతి ఇంటి ముందు స్థలాన్ని బట్టి మొక్కలు నాటాలని ఐకేపీ ఏపీఎం నరేందర్ సూచించారు. జిన్నారం మండలం సోలక్‌పల్లిలో గురువారం మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఖాళీ స్థలాలు, ఇళ్ల వద్ద, పంట పొలాల్లో మొక్కలు నాటి రక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి రాములు యాదవ్ పాల్గొన్నారు.

మజ్దూర్ మోర్చా రాష్ట్ర సంయుక్త కన్వీనర్ నియామకం

ఐడీఏ బొల్లారం, జిన్నారం: భాజపా అనుబంధ మజ్దూర్ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఐడీఏ బొల్లారానికి చెందిన కొత్వాల్ కృష్ణారెడ్డిని నియమిస్తూ గురువారం ఉత్తర్వులు అందించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి చేతుల మీదుగా ఆయన నియామకపత్రాన్ని అందుకున్నారు. ప్రధాని మోదీ విధానాలను పారిశ్రామిక గ్రామాల్లో ప్రచారం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

నులి పురుగుల నివారణా కార్యక్రమం

ఐడీఏ బొల్లారం, జిన్నారం: ఐడీఏ బొల్లారం ప్రాథమికపాఠశాలలో గురువారం జాతీయ నులి పురుగుల నివారణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ.. నులిపురుగులు ఎలా వస్తాయి? వాటి వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌తో కలిసి ఆమె నివారణా మాత్రలను చిన్నారులకు వేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు సత్కారం

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదోన్నతిపై వెళ్లిన అధ్యాపకులకు విద్యార్థులు, అధ్యాపకులు ఆత్మీయ వీడ్కోలు పలికి సత్కరించారు. పటాన్‌చెరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేసిన సేవలు మరువలేమని జీజేఎల్ఏ జిల్లా అధ్యక్షులు వెంకటేశం తెలిపారు. సత్కరించిన వారిలో మద్దిలేటి, తిరుపతయ్య, సుదీప్, కృష్ణకుమార్, రజిత, రవీందర్‌లు ఉన్నారు.

అధికారికంగా నిర్వహించాలి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భాజపా రాష్ట్ర కార్యవర్గసభ్యులు నరేందర్‌రెడ్డి, ఆదెల్లి రవీందర్‌లు డిమాండ్ చేశారు. పటాన్‌చెరు తహసీల్దార్ కార్యాలయంలో మండలపార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పక్కరాష్ట్రాలు అధికారికంగా నిర్వహిస్తుండగా.. మన రాష్ట్రంలో అధికారికంగా నిర్వహించక పోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌గుప్త, పట్టణ అధ్యక్షులు రాజన్‌సింగ్, మన్నెరాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుమార్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన పాలనాధికారి

కొండాపూర్: కొండాపూర్ పీహెచ్‌సీని గురువారం సంగారెడ్డి కలెక్టర్ మాణిక్యరాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జులై నుంచి ఆగస్టు 10 వరకు రోజువారీ ప్రసవాలు, కుని శస్త్రచికిత్సల రికార్డులను పరిశీలించారు. సంబంధిత వివరాలను వైద్యురాలు రేష్మను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు. ఇక్కడ ప్రసవాలు, కుని శస్త్రచికిత్సలు పెరగడంతో వైద్యురాలు, సిబ్బందిని అభినందించారు. ఆయన వెంట కేసీఆర్ కిట్ జిల్లా ప్రత్యేకాధికారిణి గాయత్రీదేవి ఉన్నారు.

నల్లవల్లిలో సమీక్ష

నల్లవల్లి, గుమ్మడిదల: నల్లవల్లి ఉన్నత పాఠశాలలో పాఠ్యాంశాలపై సమీక్ష చేశారు. హెచ్ఎం వెంకటేశం, ఎస్ఎంసీ ఛైర్మన్ భాస్కర్‌లు తరగతుల వారీగా ఇప్పటి దాకా ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలపై సమీక్ష చేశారు.

ఓటరు నమోదు ట్యాబ్‌లపై అవగాహన

గుమ్మడిదల, న్యూస్‌టుడే: గుమ్మడిదల రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఓటరు నమోదు ట్యాబ్‌లపై అవగాహన కల్పించారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ గోపాల్ బూత్ లెవల్ అధికారులు, ట్యాబ్ ఆపరేటర్లు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎటువంటి లోపాలు లేకుండా ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

వర్షాలు కురవాలని పూజలు

బొంతపల్లి, గుమ్మడిదల, న్యూస్‌టుడే: బొంతపల్లిలో వర్షాల కోసం గురువారం ప్రత్యేక పూజలు చేశారు. బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలు చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఈ పూజా కార్యక్రమం చేసినట్లు ఛైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సురభి నాగేందర్ గౌడ్, మాజీ ఛైర్మన్లు భద్రప్ప, విజయభాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచి గౌరీశంకర్ పాల్గొన్నారు.

అన్నదాతలకు ఊరటనిస్తున్న వర్షాలు

న్యూస్‌టుడే– రామచంద్రాపురం, జిన్నారం, గుమ్మడిదల: ఇటీవల కురిసిన వర్షాలు అన్నదాతలకు ఊరటనిచ్చాయి. బీడు భూములు పంటపొలాలుగా మారుతున్నాయి. కొన్ని రోజులుగా వరి పొలాలు పచ్చగా కళకళలాడుతున్నాయి. గ్రామాల్లోని కూలీలకు చేతినిండా పని దొరుకుతోంది. నీటి ఆధారిత పంట అయిన వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. పటాన్‌చెరు మండల గ్రామాల్లో కోనసీమ వాతావరణం తలపించేరీతిలో వ్యవసాయం చేస్తున్నారు. నీటి ప్రవాహాలు ఎక్కువగా ఉండటం వల్ల వరి సాగుబడి చేయడానికి రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇప్పటి వరకు కూరగాయలు, వర్షాధారపంటలు సాగు చేసిన భూములు సైతం పచ్చగా మారుతున్నాయి. పెద్దకంజర్ల, చిన్నకంజర్ల, ఐనోలు, ఇంద్రేశం, క్యాసారం, భానూరు, జిన్నారం, గుమ్మడిదల మండలాలోని గ్రామాల్లో వరి సాగుబడి జరుగుతోంది. వరి సాగుకు ఆసక్తి పెరుగుతోందని ఏడీ సురేష్ తెలిపారు.



నిండు కుండలా చెరువులు



కాలువల్లో నిలిచిన వర్షపునీరు



పొలాల్లో దుక్కి చేస్తున్న ట్రాక్టర్లు



పొలాల్లో నీరు



నారు మడిలో వాన నీరు..

బదిలీలు చేపట్టాలని వినతి

సంగారెడ్డి అర్బన్: ఆబ్కారీ శాఖలో హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల బదిలీలు చేపట్టాలని ఆ శాఖ సంఘం నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఆబ్కారీ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఆబ్కారీ కమిషనర్ చంద్రవదన్‌కు విన్నవించారు. ఉమ్మడి రాష్ట్రంలో, జిల్లాల విభజన తర్వాత కూడా బదిలీలు లేవని ఆ సంఘం కేంద్ర సంఘం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇక్రామ్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 335/- చిల్లర ధర రూ॥ 3.95 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 61/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

WANTED DEALERS/AGENTS

AYHC GMP ఫార్మసీ చైల్డ్ హెల్త్ కేర్ ప్రొడక్ట్స్ మా అనుబంధ మెడికల్ షాప్స్‌లో సప్లై 40% ఆదాయం మీ పెట్టుబడిపై 8500906282.

BUSINESS OFFER

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చెన్నై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. ✆ 07338784267, 09790852975.

ప్లాస్టిక్ హైడ్రాలిక్ & ఇంజక్షన్ మౌల్డింగ్ మెషిన్లు, నెలకు అత్యధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సత్యదేవ ప్లాస్టిక్స్, ✆ 77994 19487.

DISTANCE EDUCATION

BA Bcom BSC MA Mcom Msc MBA MCA Msw Blisc Mlisc DCA PGDCA Ct Kcns Distance Edu. Sangareddy. ✆ 9603937005

JOB TRAINING

సంగారెడ్డిలో Tally, ERP9 with GST నాణ్యమైన శిక్షణ Tally Institute ✆ 8328676943 / 9490784350

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలకల దివ్య ఔషదం నరాలకు శక్తి కలిగించి ధృడత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడిన వారు సైతం. 9989274075/9030102200.

FLAT FOR SALE

A.P. నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ. 16,00,000/- మాత్రమే. ✆ 0863 2261313, 94904 51313.

LAND FOR SALE

పులిమామిడి గ్రామము కందకూరు మండలము మహేశ్వరంకు 5 కిలోమీటరు 2 ఎకరముల భూమి అమ్మకమునకు కలదు. 7729864696/ 7729864696

JOBS

Wanted Finance Executives Contact: Srikrishna Finance at Shadnagar, Sangareddy, Chanda Nagar. 7997032955/ 8142232484.

URGENT Req: Sales Managers in Star Health Ins. Co. Your area wise. Good Salary+ Incentives. ✆ 7799558844/ 7799323478.

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మినెంట్ జాబ్స్ కలవు. (Males) ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ ✆ 9030225252

A.R.కన్స్యూమర్ కంపెనీలో పనిచేయుటకు 20 మంది M/F కావలెను. Q: 7th- డిగ్రీ, వయస్సు: 18-25, సం॥, జీతం: 6-9 వేలు, ఫ్రీరూం+ భోజన వసతి. ✆ 9502655230.

ఆస్కార్ చిట్స్‌ఫండ్ ప్రై॥లి॥. తుఫ్రాన్ బ్రాంచినందు పనిచేయుటకు అనుభవంగల కలెక్షన్ బాయ్స్ Asst. మేనేజర్ (బిజినెస్) కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర॥. ✆: 9133302889.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

లలిత డయాగ్నోస్టిక్ సంగారెడ్డి నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ల్యాబ్‌టెక్నీషియన్ కావలెను. ✆ 9440492426.

ఆస్కార్ చిట్‌ఫండ్ ప్రై॥ లి॥ సంగారెడ్డి బ్రాంచినందు అనుభవం గల Asst. బ్రాంచ్ మేనేజర్ (బిజినెస్) సంప్ర: ✆ 9133585511.

రాఘవ ఆటోఫైనాన్స్ సంగారెడ్డి నందు ఆఫీస్ స్టాఫ్‌గా పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. అనుభవంగల వారికి ప్రాధాన్యత. Cont: 7680880561.

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

SWAS సంస్థ నందు జాబ్ చేయుటకు స్త్రీ/పు లు కావలెను. వయస్సు: 20-35 సం॥లోపు. Q : డిగ్రీ, జీ : Rs. 10,000/-. సంప్ర : 8790549373, 8790549779.

ప్రముఖ రెడీమేడ్ మ్యాన్‌ఫాక్చరింగ్ కంపెనీ కొరకు ఆపరేటర్స్ 20 No's, క్వాలిటీ కంట్రోలర్స్ -2, టెక్నీషియన్స్ -2 కావలెను. ఉచిత వసతి కలదు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 90307 52911.

ACCOUNTING

Wanted Sales&Accountants Executives @ Varun Moters (p) Ltd, Narayankhed &jogpet ✆ contact;9160103828

FACULTY / TEACHERS

Wanted Teachers to Teach High School Social Studies in A Reputed School Surrounding at Isnapur 'x' Road, Patancheru Mandal ✆ 8686078899

TOURS & TRAVELS

శ్రీ మానస ట్రావెల్స్ కావేరి నది పుష్కర యాత్ర 3/9 శ్రీరంగం, రామేశ్వరం, పళని 12 రో. 38 క్షే॥ రూ. 8000. 15/9 తలకావేరి, గోకర్ణం, మైసూరు 10 రో. 22 క్షే॥లు. బ+టీ+బో 9000/- సం: 9493609403

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నిర్వహణ లోపం.. ప్రమాదాలకు ఊతం

న్యూస్‌టుడే, రాయికోడ్

వర్షాకాలంలో విద్యుత్తు ప్రమాదాలు అధికంగా చోటుచేసుకునే అవకాశం ఉంది. అందుకే ఆ శాఖ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి. కానీ విద్యుత్తు శాఖ నిర్లక్ష్యం కారణంగా చాలా గ్రామాల్లో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ఒరిగిన విద్యుత్తు స్తంభాలు, వేలాడుతున్న తీగలు దర్శనమిస్తున్నాయి. సరిపడా స్తంభాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు కర్రల ఆధారంగా తీగలను లాగి విద్యుత్తు వినియోగిస్తున్నారు. ఈ పరిస్థితి రాయికోడ్ మండలంలోని జంబ్గి, మామిడిపల్లి, కర్చల్, హుల్గెర తదితర ప్రాంతాల్లో నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకర తీగలు, స్తంభాలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.


గ్రామాల్లో విద్యుత్తు తీగలు, స్తంభాల దుస్థితి

హుల్గెర శివారులో ఒరిగిన విద్యుత్తు స్తంభం





వేలాడుతున్న తీగలను చూపిస్తున్న రైతు



పంటపొలాల్లో వేలాడుతున్న తీగలు



సింగీతం శివారులో కర్రల ఆధారంతో తీగల ఏర్పాటు

యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దు

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిస కావద్దని సంగారెడ్డి పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి సూచించారు. గురువారం స్థానిక వైఎంఆర్ గార్డెన్‌లో యువజన సంఘాల సమితి, టీజీవీపీ, టీజీవీఎస్, ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రుల, గురువుల ఆశయాలకు అనుగుణంగా పని చేసి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. సంఘం నాయకులు పూల్‌సింగ్, గాల్‌రెడ్డి, బ్రహ్మంరెడ్డి, శివ, అరవింద్, నాగరాజు, సునీత, సాజీద్ మాస్టర్, గణేష్, వెంకట్, సురేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి

అవగాహన పెంచుకోవాలి.. మాత్రలు వేసుకోవాలి

సంగారెడ్డి అర్బన్: నులి పురుగుల నివారణకు తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలని జిల్లా పాలనాధికారి మాణిక్యరాజ్ సూచించారు. గురువారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా స్థానిక బైపాస్ రోడ్డులోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. అవగాహన పెంచుకొని.. తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మోజీరాం రాథోడ్, గాయత్రీదేవి, హరిణ్మయి, ప్రసాద్, ఆర్‌బీఎస్‌కే జిల్లా సమన్వయకర్త శశాంక్ దేశ్‌పాండే, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని పరిశీలించిన పాలనాధికారి

సదాశివపేట: ఆత్మకూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా పాలనాధికారి మాణిక్యరాజ్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు.. వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. వైద్యులు ప్రవీన్‌కుమార్, భావన, శశాంక్ దేశ్‌పాండే, తదితరులు పాల్గొన్నారు.



మాత్రలు వేస్తున్న పాలనాధికారి మాణిక్యరాజ్, చిత్రంలో వైద్యాధికారులు మోజీరాం రాథోడ్, గాయత్రీదేవి

గాంధీ వారసులం.. స్వచ్ఛ సైనికులం

(మొదటిపేజీ తరువాయి) సూచనలు, సలహాలు అధికారులకు అందించారు. 'పెళ్లి చేసే ముందు మీ ఇంటిలో మరుగుదొడ్డి ఉందా? అని అడగాలి. రేషన్ ద్వారా సరకులు నిలిపేయాలి. ఇతరుల ఆరోగ్యానికి నష్టం కలిగిస్తున్నారనే కారణంతో జరిమానా విధించాలి. స్ఫూర్తిదాయక అంశాలను ప్రతి ఒక్కరికీ చేరవేయాలి.' ఇలా విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలతో ఆకట్టుకున్నారు. ఇందులో ఒకరిద్దరు మినహా మిగతా అందరూ అమ్మాయిలే కావడం విశేషం. వీరి నుంచి వచ్చిన సలహాల్లో మేలైన వాటిని ఆచరణలో పెట్టేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. స్వచ్ఛభారత్ మిషన్(గ్రామీణ) కన్వీనర్ చంద్రమౌళి, జిల్లా మేనేజరు కిరణ్, సమన్వయకర్త స్వామి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా స్వచ్ఛ భారత్ ప్రేరక్ హరీశ్ ఈ వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నారు.

ఇకపై స్వచ్ఛ నమస్కారం...

● పాఠశాలలో ఒకరితో మరొకరు పలకరించుకునే సమయంలో, ఉపాధ్యాయులను గౌరవించే క్రమంలో స్వచ్ఛ నమస్కారం పెడతామని విద్యార్థులు ముక్తకంఠంతో తెలిపారు. ● తమ గ్రామంలో మరుగుదొడ్లు ఇంకా నిర్మించుకోని వారి ఇళ్లకు వెళ్లి నచ్చజెపుతామన్నారు. ప్రభుత్వం అందించే సాయం, కట్టుకోకపోవడంతో వారితోపాటు మొత్తం పల్లెకు జరిగే కీడునూ వివరిస్తామంటున్నారు. ● మరుగుదొడ్డిని వాడకుంటే వచ్చే కష్టాలు, కలిగే రోగాల గురించి వీడియోలు రూపొందించి గ్రామాల్లో ప్రదర్శిస్తే మేలని వారు అభిప్రాయపడ్డారు. ● ప్రార్థన సమయంలో ప్రతి రోజూ కొంత సమయం స్వచ్ఛతకు సంబంధించిన అంశాలకి కేటాయించాలన్నారు. ● గ్రామాల్లోని యువత స్వచ్ఛ వలంటీర్లుగా మారి ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించేలా చూస్తే ప్రయోజనం ఉంటుందన్నారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు



మరుగుదొడ్డున్నాయా... అని అడగాల్సిందే!

-ఏ. శివమణిశ్రీ, జడ్పీహెచ్ఎస్, సంగారెడ్డి

అమ్మాయిలకు వివాహం చేసే సమయంలో వరుడు ఏం పని చేస్తున్నాడు? వారి కుటుంబసభ్యులు ఎంతమంది? ఈ వివరాలను అడిగేకంటు ముందే వారి ఇంట్లో మరుగుదొడ్డి ఉందా? అని అడగాలి. ఇదే సమయంలో మీ ఊరిలో అందరి ఇళ్లలోనూ మరుగుదొడ్డి ఉన్నాయా? అని ఆరాతీయాలి. లేవని చెబితే సంబంధం వదులుకోవాలి. ఇలా కనీసం ఒక్కరు చేసినా గ్రామంలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకుంటారు.



ఇతరుల ఆరోగ్యాన్ని పాడు చేసే హక్కు లేదు

-ఎం.విజయలక్ష్మి, జడ్పీహెచ్ఎస్, బిలాల్‌పూర్

బహిరంగ మలవిసర్జన చేసేవారు తమతోపాటు ఇతరుల ఆరోగ్యాన్ని దెబ్బతీసేవారే. ఇతరులను అనారోగ్యానికి గురి చేసే హక్కు ఎవరికీ ఉండదు. అందుకే ఈ విషయాన్ని గ్రామస్థులకు స్పష్టంగా వివరించాలి. తమ ఇంటిలో మరుగుదొడ్డి ఉన్నా... ఇతరుల ఇళ్లలో లేకుంటే ఊరంతా రోగాల బారిన పడతుందని వారికి స్పష్టం చేయాలి. అయినా మరుగుదొడ్డి నిర్మించుకోకుంటే వారికి జరిమానా వేయాలి. గ్రామస్థులే బాధ్యతగా తీసుకొని ఆ ఊరిలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించేలా చూడాలి. ఇలా చేస్తే స్వచ్ఛ సంగారెడ్డి సాధ్యమవుతుంది.

సమయమిస్తే.. పట్టా ఇచ్చేద్దాం!

(మొదటిపేజీ తరువాయి) జిల్లాల్లోని చాలామంది రైతులు ధ్రువపత్రాలు అందుకోలేకపోయారు. ఇప్పటి వరకు సిద్ధం చేసిన పట్టాల్లో ఎన్నింటిని అందించారు? ఇంకా ఎన్ని ఇవ్వాలనే విషయంలోనూ అధికారుల వద్ద స్పష్టమైన సమాచారం లేని పరిస్థితి. జిల్లా కలెక్టరేట్లలో అడిగితే ఆ వివరాలు తమ వద్ద లేవని, స్థానిక తహసీల్దార్ల వద్దనే అందుబాటులో ఉంటాయని సంబంధిత విభాగాధికారులు స్పష్టం చేస్తున్నారు. తమ వద్ద కేవలం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? వాటిలో ఇప్పటివరకు ఎన్నింటిని అనుమతించారు? ఎన్నింటిని తిరస్కరించారనే వివరాలు మాత్రమే ఉన్నాయంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులకు సమయమిచ్చి త్వరగా ఈ పంపిణీని పూర్తి చేయాల్సిన అవసరముంది.

రుణాలు తీసుకునే వెసులుబాటు

అయిదెకరాలోపు వ్యవసాయ భూమిని సాదాబైనామాపై కొనుగోలు చేసిన రైతులకు చట్టబద్ధత కల్పించేందుకు అవకాశం కల్పించారు. వీరికి త్వరితగతిన పట్టాలు ఇస్తే బ్యాంకుల్లో రుణాలు తీసుకోవచ్చు. తామ పట్టామార్పిడి చేయడంతోపాటు ఆన్‌లైన్ పహాణీల్లోనూ అన్ని మార్పులు చేసి సిద్ధంగా ఉంచామని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. అర్హులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, అన్ని పత్రాలూ ఆన్‌లైన్‌లో తీసుకోవచ్చని అంటున్నారు. అధికారికంగా వీరికి అవసరమైన ధ్రువపత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వకపోవడంతో బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదు. పట్టాదారు పాసుపుస్తకాలు ఉంటేనే బ్యాంకర్లు రుణాలు ఇస్తారు. ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే మేలు. ఇక రెండు జిల్లాల్లోనూ అనుమతించిన వాటి కంటే తిరస్కరించిన దరఖాస్తుల సంఖ్యనే ఎక్కువగా ఉంది. నిబంధనల మేరకు దరఖాస్తులు లేకపోవడం, ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారూ క్రమబద్ధీకరణ కోసం రావడంతో పాటు అసైన్డు భూములు కొనుగోలు చేసిన వారు పట్టామార్పిడి చేయాలని వచ్చినట్లు అధికారులు వివరిస్తున్నారు. అందుకే ఆయా దరఖాస్తులను పక్కనపెట్టామంటున్నారు.

రెండు జిల్లాలకు సంబంధించిన గణాంకాలిలా...

వివరం	సంగారెడ్డి	మెదక్
దరఖాస్తులు	8,702	26,634
అనుమతించినవి	36.47%	49.60%
తిరస్కరించినవి	63.46%	50.32%

శ్యామల గంగ... బతుకునివ్వంగ!

(మొదటిపేజీ తరువాయి) జోన్లుగా విభజించారు. వర్షాకాలంలో రైతులంతా పంటలు వేస్తూ... రబీలో మాత్రం నీటి లభ్యతకు అనుగుణంగా జోన్ల వారీగా వైబందీ నిర్వహించి సాగు చేసుకోవాలని నిర్ణయించారు.

ఏడేళ్ల క్రితం కాలువల ఆధునికీకరణ

జలాశయం కుడి, ఎడమ కాలువలకు అప్పట్లో కొంతమేరకు గైడ్‌వాల్ నిర్మించి, రాతి తెట్టెలు అమర్చారు. నీటి ప్రవాహానికి వాటికి బుంగలు, గండ్లు పడ్డాయి. సాగునీరంతా వృథాగా వాగుల్లోకి పోవడంతో చివరి ఆయకట్టుకు సాగునీరందక రైతులు ఇబ్బందులకు గురయ్యేవారు. దాంతో 2010 సంవత్సరంలో రూ.14 కోట్ల ఖర్చుతో కాలువలను బాగు చేశారు. అయితే... కాలువలను మాత్రమే ఆధునికీకరించి సిమెంట్ కట్టడాలను విస్మరించడంతో లక్ష్యం నెరవేరలేదు. తిరిగి కాలువల పరిస్థితి మొదటి రావడంతో ఆయకట్టు రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

రూ.24 కోట్లతో ప్రతిపాదనలు

జలాశయంలోనికి యాభై సంవత్సరాలుగా పూడిక వచ్చి చేరుతోంది. నాటి నుంచి నేటి వరకు ఎన్నడూ దాన్ని తొలగించలేదు. ప్రారంభం నాటితో పోలిస్తే అనధికారిక ఆయకట్టు సైతం పెరిగింది. మరోవైపు కాలువల పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయి. ఫలితంగా చివరి ఆయకట్టు రైతుల పొలాలకు నీరు చేరడంలేదు. సమస్యను పరిష్కరించాలంటూ రైతులు చేసిన విన్నపం మేరకు నీటి పారుదల శాఖ అధికారులు.... దెబ్బతిన్న కాలువల ప్రాంతంలో గైడ్ వాల్స్, శిథిలదశలో ఉన్న సిమెంటు కట్టడాల స్థానంలో నూతన కట్టడాలను నిర్మించేందుకు రూ.24 కోట్ల విలువైన ప్రతిపాదనలు పంపించారు. ఈపనులు పూర్తయితే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.



ఆయకట్టుకు తొలిసారి సాగునీరు విడుదల చేసినప్పుడు వేసిన శిలాఫలకం

జలాశయం పూర్తి వివరాలు

- రకం: మధ్య తరహా ప్రాజెక్టు
- పూర్తి నీటిసామర్థ్యం: 746.13 మిలియన్ క్యూబిక్ అడుగులు
- నీటిమట్టం: 1493 అడుగులు
- నిర్దేశిత ఆయకట్టు: 6,060 ఎకరాలు
- జలాశయం పనులు ప్రారంభం: 1965 సంవత్సరం
- నిర్మాణం పూర్తి: 1967
- ఆయకట్టుకు తొలిసారి నీటి విడుదల: 1967, ఆగస్టు 12

ఎత్తిపోతలతోనే పునరుజ్జీవం

గతంలో నల్లవాగు జలాశయం ఏడాదికి ఒకసారి నిండితే రెండు సీజన్లలోనూ పంటలు సాగయ్యేవి. ప్రస్తుతం నాలుగుసార్లు నిండి పొంగి పొర్లితే తప్ప ఒక్క పంట పండని పరిస్థితులు నెలకొన్నాయి. పూడిక పెరగడం, ఎగువ ప్రాంతంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో నీటి నిలువ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా ఆయకట్టుకు సరిపడా నీరందడంలేదు. ఈ నేపథ్యంలో మంజీరాపై ఎత్తిపోతల పథకం నిర్మించి, అందులోని నీటిని మళ్లిస్తేనే నల్లవాగు జలాశయం పరిధిలో ఉన్న పూర్తిస్థాయి ఆయకట్టు సాగులోకి వస్తుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

రైతు కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం: రాములు, పోచాపూర్, సర్పంచి

నల్లవాగు ప్రాజెక్టుతో వందలాది రైతు కుటుంబాలు బాగుపడ్డాయి. అంతకుముందు ఎలాంటి పంటలు పండని ప్రదేశంలో సిరులు కురిశాయి. నిరుపేద కుటుంబాలు కూడా ఆర్థిక స్థిరత్వాన్ని సాధించాయి. కుడి, ఎడమ కాలువల్లో క్రమం తప్పకుండా పూడిక తీస్తూ... నీటి ప్రవాహం ఉండేలా చూసుకుంటే చివరి ఆయకట్టు రైతులు కూడా బాగుపడతారు.

అలుగుపై షట్టర్లు అమరిస్తే మేలు: -మల్లారీ, అంతర్గాం సర్పంచి

నల్లవాగు జలాశయం నుంచి ఎడమ కాలువకు నిరంతరంగా నీరు సరఫరా జరగాలంటే అలుగుపైన షట్టర్లు అమర్చాలి. సిమెంటు కట్టడం ఉండటంతో నీరు సరిగ్గా సరఫరా జరగడంలేదు. ఎడమకాలువ అలుగు దాటి ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటే రైతులకు మేలు జరుగుతుంది.

ఇరవై ఏళ్లుగా నీరు లేదు: సంగప్ప, రైతు, కల్హేర్

చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలని ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఫలితం దక్కలేదు. కాలువలను ఆధునికీకరించి, సిమెంటు కట్టడాలను నిర్మిస్తే చివర ఉన్న పొలాలకు సైతం సాగు నీరు అందుతుంది. ప్రాజెక్టు కుడికాలువ చివరి ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరంది ఇరవై సంవత్సరాలైంది. ఇప్పటికైనా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే తప్ప అందరికీ నీరందదు.

తూములు, కాలువలు బాగుచేయాలి: బాలయ్య, రైతు, క్రిష్టాపూర్

నల్లవాగు తూములు, కాలువలు చాలావరకు శిథిలావస్థకు చేరాయి. పలితంగా సాగునీరు వృథా అవుతోంది. తూములు, కాలువలను బాగుచేస్తే చివరి ఆయకట్టుకు నీరుచేరి రైతులు లబ్ధి పొందుతారు. కాలువల మరమ్మతుల పేరిట నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. ఈసారి నిధులు వచ్చినప్పుడు పక్కాగా వ్యవహరించాలి.




ఎస్సారెస్పీ ప్రాజెక్టుపైకి వెళ్తున్న ముఖ్యమంత్రి వాహన శ్రేణి



కరీంనగర్, మెదక్ జిల్లా నేతల మాటామంతి



వేదికపై వేములవాడ ఎమ్మెల్యే రమేష్, మంత్రి పద్మారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్



వేదికపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



సభా ప్రాంగణానికి వస్తున్న కరీంనగర్ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే దయాకర్ రావు, వరంగల్ నేతలు

శ్రీరామజనసాగరం

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో చేపడుతున్న శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పోచంపాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రైతులు, తెరాస శ్రేణులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు. మేడిగడ్డ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ఎత్తిపోసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసితీరుతామని పేర్కొన్నారు. - ఈనాడు, నిజామాబాద్



వేదిక వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న హోం మంత్రి నాయిని



వేదిక వద్ద మంత్రి ఈటలతో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్



ఎంపీ కవితతో మంత్రి పోచారం



జుక్కల్, బోధన్ ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, షకీల్, నిజామాబాద్ జడ్పీ ఛైర్మన్ రాజు







పునరుజ్జీవ పథకం పైలాన్ ఇదే



ప్రదర్శనతో సభా ప్రాంగణానికి వస్తున్న మత్స్యకారులు





జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు : ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన



అభివాదం చేస్తున్న కార్యకర్తలు



వేదికపై ఎంపీ కవిత సెల్ఫీ



వరద కాలువ వద్ద ప్రత్యేక పూజలు



ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి ఎంపీ బాల్క సుమన్ మాటామంతి




కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్సీ నారదసు లక్ష్మణ్‌రావు



ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనప్ప

దరఖాస్తు.. భారం మస్తు!



ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన ప్రతి విద్యార్థి.. ఆపై చదువులకు దరఖాస్తు చేసుకోవడం నుంచి కళాశాలలో చేరడం వరకు ఆర్థికంగా చాలా భారం మోయాల్సి వస్తోంది. కోర్సు ఫీజుల కంటే అభ్యర్థులకు ఈ ఖర్చులే భారీగా ఉంటున్నాయి. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఏకరూప ప్రవేశ పరీక్ష వంటిది నిర్వహించి అందులో ర్యాంకు ఆధారంగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలనే ప్రతిపాదన ఉన్నా.. అది అమలుకు నోచుకోవట్లేదు. దీంతో ఆయా వర్సిటీలు నిర్వహించే పరీక్షలకు అభ్యర్థులు చదవడం, రాయడంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. దీనికి తోడు ఆర్థికంగా చాలా వ్యయప్రయాసలకు లోనవుతున్నారు.

- **రిజిస్ట్రేషన్ పేరుతో రూ.వెయ్యి వసూలు**
- **సీటు రాకున్నా ఆవేవీ వెనక్కిరావు**
- **వసూళ్లపైనే వర్సిటీల దృష్టి**
- **కోర్సు ఫీజుకంటే ఈ ఖర్చులే ఎక్కువ**
- **ఆవేదన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు**

ఈనాడు, హైదరాబాద్

ఉన్నత విద్యను అందించే ప్రభుత్వ వర్సిటీలు పలు దశల్లో విద్యార్థుల నుంచి నగదు వసూళ్లే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయనే విమర్శ గుప్పుమంటోంది. చాలామంది విద్యార్థులు ఏ విశ్వవిద్యాలయంలో సీటు వస్తుందో తెలియక అన్ని ప్రవేశ పరీక్షలు రాస్తున్నారు. ఒకొక్క ప్రవేశ పరీక్షకు రూ.800 - రూ.1000 వరకు దరఖాస్తు ఫీజు ఉంటోంది. ఆన్‌లైన్‌లోనే ఈ మొత్తాన్ని విద్యార్థులు చెల్లిస్తున్నారు. ఈ దరఖాస్తుతోపాటు అభ్యర్థులు ఆయా ధ్రువపత్రాలు, అభ్యర్థుల చిత్రాలు అప్‌లోడ్ చేయడానికి రూ.200 నుంచి రూ.300 వరకు ఖర్చు అవుతోంది. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు.. రిజిస్ట్రేషన్ పేరుతో మళ్లీ రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటోంది. వెనకబడిన వర్గాల వారికి రూ.500 వరకు ఉంటోంది. ఎవరినీ వదలకుండా ప్రతి అభ్యర్థి నుంచి రిజిస్ట్రేషన్ పేరుతో నగదు వసూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేసిన మొత్తం ఏదీ అభ్యర్థులకు వెనక్కి ఇవ్వట్లేదు. అభ్యర్థులు ఒకే వర్సిటీలో పలు కోర్సులకు సంబంధించి ప్రవేశ పరీక్ష రాస్తే అన్ని దరఖాస్తులకు ఫీజు వేర్వేరుగా కట్టాల్సిందే. అదేతీరులో కౌన్సెలింగ్ సమయంలోను అన్ని విభాగాలకు రిజిస్ట్రేషన్ ఫీజు కట్టాల్సిందే. ఇలా విశ్వవిద్యాలయాలు నిలువుదోపిడీకి పాల్పడుతున్నాయని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీట్ల సంఖ్యతో పొంతన లేకుండా ఆహ్వానం..

వర్సిటీలో ఒకొక్క విభాగానికి 20 సీట్లు ఉన్నాయనుకుంటూ వాటికి పోటీపడుతూ 500 మంది వరకు పరీక్షలు రాస్తున్నారు. వీరిలో ఉత్తీర్ణత మార్కులు దాదాపు 80శాతం మంది సాధిస్తున్నారు. వీరందరికీ ఆయా వర్సిటీలు కౌన్సెలింగ్‌కు పిలుస్తున్నాయి. వచ్చిన వెంటనే మొదటే అభ్యర్థులు రూ.వెయ్యి కట్టి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిబంధన పెడుతున్నాయి. సీటు వస్తుందన్న భరోసా లేకుండానే ఈ నగదు వసూలు చేస్తున్నాయి. ఉన్న 20 సీట్లకు సుమారు 400 మందికి ఆహ్వానాలు పంపించి వర్సిటీలు సొమ్ముచేసుకుంటున్నాయి. సీటు రాదని తెలినా అందరినీ ఆహ్వానించడంపై అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీటు దక్కిన తర్వాత ధ్రువపత్రాలు పరిశీలించి రిజిస్ట్రేషన్ తదితర ఖర్చులు తీసుకుంటే బాగుంటుందని వారు సూచిస్తున్నారు. ఈ ఖర్చులేవీ వెనక్కి ఇవ్వకుండా వర్సిటీలు అభ్యర్థుల నుంచి దోపిడీకి పాల్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఖర్చుతో సంబంధం లేకుండా వసూళ్లు..

ప్రవేశ పరీక్ష నిర్వహణకు, ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ తదితర ప్రక్రియలకు వర్సిటీలకు ఎంత ఖర్చు అవుతుందో లెక్కతేల్చడం లేదు. వీటి ఖర్చులు పేరుతో భారీగా అభ్యర్థుల నుంచి వసూళ్లకు పలు వర్సిటీలు పాల్పడుతున్నాయి. పరీక్షలు, కౌన్సెలింగ్ నిర్వహణలకు ఎంత ఖర్చు అవుతుందో దానికి కాస్త అటూఇటూ నగదు వసూలు చేయకుండా పదిరెట్లు వరకు తీసుకుంటున్నాయని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు జేఎన్‌ఏఎఫ్‌ఏయూ ఆగస్టు 8 నుంచి 11 వరకు కౌన్సెలింగ్‌లను నిర్వహిస్తోంది. కొన్ని విభాగాల్లో చాలా తక్కువ సీట్లు మాత్రమే ఉన్నాయి. అయినా 300కు పైగా అభ్యర్థులను కౌన్సెలింగ్‌కు పిలిచారు. వారి నుంచి ఆదిలోనే రూ.వెయ్యి చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేస్తున్నారు. సీటు రాకపోయినా ఈ నగదు వెనక్కిరాదంటూ అధికారులు చెప్పడంతో పలువురు ఆభ్యర్థులు వర్సిటీ తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేతీరులో నగరంలోని పలు ప్రభుత్వ వర్సిటీలు వసూళ్లకు పాల్పడుతున్నాయని విద్యారంగ నిపుణులు వివరిస్తున్నారు. విద్యార్థుల ప్రవేశ పరీక్షలకే ఎక్కువ ఖర్చుపెట్టాల్సి వస్తోందని, దీనిపై ప్రభుత్వం స్పందించి వర్సిటీలు ఈ తరహా వసూళ్లకు పాల్పడకుండా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

- *ఒకొక్క వర్సిటీకి సగటున 2వేల దరఖాస్తులు వచ్చాయనుకుంటే ఒకొక్క అభ్యర్థి నుంచి రూ.1000 చొప్పున మొత్తం రూ.20 లక్షలు ఆదాయం సమకూరుతోంది. కౌన్సెలింగ్ పేరుతో అభ్యర్థుల నుంచి రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.వెయ్యి వసూలు చేస్తున్నాయి. ఇలా ఒకొక్క వర్సిటీకి దాదాపు రూ.15లక్షల పైచిలుకు ఆదాయం లభిస్తోంది.*
- *ఇంటర్ పూర్తి చేసిన ప్రతి అభ్యర్థి దాదాపు అయిదు నుంచి పది ప్రవేశ పరీక్షలు రాస్తున్నాడు. దరఖాస్తు, కౌన్సెలింగ్ తదితరాలన్నింటికీ ఒకొక్క పరీక్షకు రూ.3వేలు వరకు ఖర్చు చేస్తున్నాడు. అంటే పది పరీక్షలు రాసాడనుకుంటే అభ్యర్థికి కేవలం ప్రవేశ పరీక్షల ఖర్చు రూ.30వేలు అవుతోంది. ఇవేవీ వెనక్కిరావు. సీటు వచ్చిన తర్వాత ఆ కోర్సు ఫీజు అదనం.*
- *అన్ని ప్రభుత్వ వర్సిటీలు యూజీ కోర్సులన్నింటికీ ఒకే పరీక్ష నిర్వహించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. అది అమలుకు నోచుకోవట్లేదు. దీంతో విద్యార్థులు ఆయా పరీక్షలకు సన్నద్ధమవుతూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. దూరప్రాంతాల్లో ఉండేవారు వ్యయప్రయాసలకు గురై పరీక్షలకు హాజరుకావాల్సి వస్తోంది.*

ఉదాహరణకు జేఎన్‌ఏఎఫ్‌ఏయూలో సీట్లు, అభ్యర్థులకు ఆహ్వానాలు పంపిన సమాచారం ఇలా..

కోర్సు	రెగ్యులర్ సీట్లు	ఎస్ఎస్ఎస్ సీట్లు	అభ్యర్థులకు ఆహ్వానం
బీఎఫ్‌ఏ(అప్లైడ్ ఆర్ట్, పెయింటింగ్, స్లక్పచ్చర్, యానిమేషన్)	65	100	516
బీఎఫ్‌ఏ(ఫొటోగ్రఫీ)	30	15	303
బి.డిజైన్(ఇంటీరియర్ డిసైన్)	-	60	185

దరఖాస్తుల తోనే భారీ ఆదాయం..

హైదరాబాద్‌లో జేఎన్‌ఏఎఫ్‌ఏయూ, జేఎన్‌టీయూ, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఉస్మానియా తదితర ప్రభుత్వ వర్సిటీలున్నాయి. ఇవన్నీ యూజీ, పీజీ కోర్సుల భర్తీలకు ప్రవేశపరీక్షలు నిర్వహిస్తున్నాయి. అభ్యర్థుల నుంచి దరఖాస్తు రూపంలో ఫీజు వసూలు చేస్తున్నాయి. ఈ ఫీజులు ఆయా వర్సిటీలు ఒక్కొక్క విధంగా వసూలు చేస్తున్నాయి. అలాగే కొన్ని వర్సిటీలు కౌన్సెలింగ్‌లకు రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయట్లేదు. కొన్ని మాత్రం భారీగా వసూలు చేస్తున్నాయి. చాలామంది అభ్యర్థులు ఎక్కడ సీటు వస్తుందో స్పష్టతలేకపోవడంతో పలు పరీక్షలు రాస్తున్నారు. ఆ తర్వాత కౌన్సెలింగ్ పేరుతో రిజిస్ట్రేషన్ అంటూ మళ్లీ కొన్ని వర్సిటీలు రుసుము వసూలు చేస్తున్నాయి. ఈ ఫీజులేవీ అభ్యర్థులకు వెనక్కి ఇవ్వట్లేదు. సీటు రాకపోయినా ఈ మొత్తం ఎందుకు వెనక్కి ఇవ్వరని పలువురు అభ్యర్థులు వర్సిటీల అధికారులతో వాగ్వాదానికి దిగుతున్నారు. అయినా, వీరి ఆవేదన వర్సిటీలు పట్టించుకోవట్లేదు.

మాదక ద్రవ్యాలపై..

రైల్వే పోలీసుల నిఘా

- గుట్టుచప్పుడు కాకుండా రైళ్లలో తరలుతున్న వైనం
- స్పెషల్ డ్రైవ్‌లో 783 కిలోల గంజాయి పట్టివేత

న్యూస్‌టుడే, కాచిగూడ


జాగిలంతో తనిఖీ చేస్తున్న పోలీసులు

మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై రైల్వే పోలీసులు దృష్టి సారించారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు ఎంపిక చేసుకున్న కొన్ని ప్యాసింజర్ రైళ్ల ద్వారా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను కొందరు గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న వైనం వారి దృష్టికి వచ్చింది. రోడ్డు మార్గంలో చెక్‌పోస్టులతోపాటు పోలీసుల తనిఖీలు, నిఘా అధికంగా ఉండటం వల్ల అక్రమార్కులు గంజాయి తరలింపునకు రైలు మార్గాన్ని ఎంచుకున్నారు. బ్యాగులలో గంజాయి పెట్టుకుని సామాన్య ప్రయాణికుల తరహాలో తరలిస్తున్నారు. వ్యాపారులు అక్రమ రవాణాకు అమాయకులను వినియోగించుకుంటున్నారు. వారికి డబ్బు ఆశ చూపి ఫలానా చోట అందజేయాలని పంపిస్తున్నారు. రైల్వే పోలీసులకు పట్టుబడుతున్న వారిలో ఇలాంటి వారే అధికంగా ఉంటున్నారు. తెలంగాణలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, సినీ రంగ ప్రముఖుల వినియోగం నేపథ్యంలో రైల్వే పోలీసులు వాటికి అడ్డుకట్ట వేయడానికి జులై 17న స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఇది సత్ఫలితాన్ని ఇచ్చింది.

ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో

ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని అటవీ ప్రాంతాల్లో గంజాయిని సాగు చేస్తున్నారు. అక్రమార్కులు అక్కడ కిలో గంజాయిని రూ.1000 నుంచి రూ. 2000 వరకు కొనుగోలు చేస్తున్నారు. అక్కడి నుంచి గంజాయిని రైళ్ల ద్వారా నగరం మీదుగా ముంబయి, పుణె, దిల్లీకి తరలిస్తున్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. అక్కడ గంజాయికి ఉన్న డిమాండ్‌ను బట్టి కిలో రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు విక్రయిస్తున్నారు. గంజాయి రవాణాకు అమాయకులకు డబ్బును ఎరగా వేస్తున్నారు. గంజాయి బ్యాగులను తీసుకెళ్లి తాము చెప్పిన చోట ఇచ్చి వచ్చినందుకు ఒక్కొక్కరికి రూ.2 వేల వరకు ఇస్తున్నట్లు కాచిగూడలోని రైల్వే హైదరాబాద్ లైన్ పోలీసులకు వికారాబాద్ వద్ద గత నెల 20న పట్టుబడ్డ ఒడిశాలోని బరంపురానికి చెందిన దంపతులు బంకుల్ బెహరా(40)- సౌజని(30) విచారణలో వెల్లడించారు. వారి నుంచి 32 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఒడిశాలోని బరంపురం నుంచి పుణెకు వీరు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారు.

మూడేళ్లలో 2,528 కిలోలు స్వాధీనం: రైల్వే పోలీసులు 2015 నుంచి 2017 వరకు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న 94 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై 62 కేసులు నమోదు చేశారు. వారి నుంచి 2,528.63 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ బహిరంగ మార్కెట్లో రూ. 2.52 కోట్లు ఉంటుందని రైల్వే పోలీసుల అంచనా.


పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల ద్వారా

రైళ్లలో తీసుకెళితే ఎవరూ గుర్తించరనే దీమాతో గంజాయిని లగేజీ బ్యాగులలో పెట్టి రవాణా చేస్తున్నారు. దీంతో రైల్వే పోలీసులు కోణార్క్, లోకమాన్య తిలక్, గోదావరి, గౌతమి, దేవగిరి, నవజీవన్, విశాఖ తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు నాందేడ్ తదితర ప్యాసింజర్ రైళ్లపై దృష్టి కేంద్రీకరించారు. సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ పరిధిలో 12 ప్రత్యేక రైల్వే పోలీస్ తనిఖీ, నిఘా బృందాలను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్‌లో రెండు, కాచిగూడలో ఒకటి, నాంపల్లిలో ఒకటి మొత్తం నాలుగు బృందాలు పనిచేస్తున్నాయి. వికారాబాద్, వరంగల్, కాజీపేట, నిజామాబాద్, బాసర, ఖమ్మం, మంచిర్యాల తదితర ప్రాంతాల్లో కూడా రైల్వే పోలీస్ బృందాలు రైళ్లలో సోదాలు చేస్తున్నాయి. జులై 17 నుంచి ఆగస్టు 8 వరకు 15 కేసుల్లో 783 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 28 మందిని అదుపులోకి తీసుకున్నారు.

చాలా వరకు అరికట్టాం : ఎస్.రాజేంద్రప్రసాద్, ఇంఛార్జి రైల్వే ఎస్పీ, సికింద్రాబాద్

గతంతో పోల్చుకుంటే గంజాయి అక్రమ రవాణాను చాలా వరకు అరికట్టాం. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో గంజాయి సాగుచేసి అక్కడి నుంచి నగరం మీదుగా రైళ్లలో తరలిస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రైళ్లలో నిఘా తీవ్రతరం చేశాం. విస్తృతంగా తనిఖీలు నిర్వహించి పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నాం. గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడానికి కృషి చేస్తున్నాం.

సంవత్సరం	కేసులు	పట్టుబడ్డ నిందితులు	స్వాధీనం చేసుకున్న గంజాయి
2015	16	22 మంది	719 కిలోలు
2016	20	34 మంది	731.63 కిలోలు
2017 (జులై 31 వరకు..)	26	38 మంది	1,078 కిలోలు



కార్పొరేటుకు ధీటుగా సూపర్‌స్పెషాలిటీ దిశగా గాంధీ ఆసుపత్రికి వడివడిగా అడుగులేస్తుండడం పేద ప్రజలకు తీపి కబురే. ఆసుపత్రిలో రోజురోజుకి వసతులు, అత్యాధునిక వైద్య పరికరాలు సమకూరుతున్నా సిబ్బంది కొరత మాత్రం తీరడంలేదు. ఈ సమస్యను కూడా పాలకవర్గం అధిగమిస్తే పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

వసతులు మెరుగు... సిబ్బంది తరుగు

- 'గాంధీ'లో సరిపడా లేని వైద్య సిబ్బంది
- ప్రతిపాదనలు పంపినా స్పందన కరవు
- నియామకాలు చేపడితే మరింత చక్కటి సేవలు

ఇదీ ప్రస్తుత స్వరూపం					
	2000 మొత్తం పడకలు	3000 రోజూ ఓపీ రోగులు	200 ఇన్‌పేషెంట్లు	50 పెద్ద శస్త్రచికిత్సలు	150 చిన్న శస్త్రచికిత్సలు

న్యూస్‌టుడే, గాంధీ ఆసుపత్రి

గాంధీ ఆసుపత్రిలో అన్ని స్థాయిల సిబ్బందిని నియమించాల్సిన అంశం ఇప్పుడు అనివార్యమైంది. ఏఏ విభాగాల్లో ఎంత మేరకు సిబ్బంది అవసరమో జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి ఆసుపత్రి పాలనాయంత్రాంగం నివేదించినా ఇప్పటివరకు స్పందన కరవైంది. గతంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా సిబ్బంది ఎంతమంది కావాలో జాబితాను పంపాలని ఆదేశించడంతో యంత్రాంగం ఓ జాబితాను తయారుచేసి పంపించింది. ప్రస్తుతం రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారు.. ఎంత మంది ఇన్‌పేషెంట్లుగా చేరుతున్నారు. ఎంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారు.. వైద్యులు ఎంతమంది ఉన్నారు తదితర వివరాలను బేరీజు వేసిన ఆసుపత్రి పాలకవర్గం పెరిగిన అవసరాలకు అనుగుణంగా అదనంగా ఇంకెందరు కావాలనే అంశంపై తీవ్రంగా చర్చించి ఓ జాబితాను రూపొందించి డీఎంఈకి నివేదించారు.

ఉన్నవారితోనే నెట్టుకుపోమనే యత్నం

అత్యవసర విభాగం భవనంలోని మూడో అంతస్తులో కొత్తగా అందుబాటులోకి వచ్చిన 65 పడకల ఐసీయూ వార్డుకు వైద్య సిబ్బంది ప్రత్యేకంగా అవసరం ఉంటుంది. కొత్తగా ఎవర్నీ నియమించకపోవడంతో ఉన్న వారిలోంచే కొంతమందిని ఎంపికచేసి కొత్త వార్డులో నియమించారు. అత్యవసర విభాగానికి అనుబంధంగా కొనసాగుతున్న టీఎంటీ, ఐసీయూ వార్డులో పనిచేసే వైద్యులు, నర్సులు, వార్డు బాయ్‌లను కొత్త వార్డులోకి తరలించారు. అత్యవసర విభాగంలో రోగిని పరీక్షించాక ఐసీయూ అవసరమైన రోగులను ఎలాగూ అక్కడికే పంపించనున్న దృష్ట్యా కింద నున్న అన్ని స్థాయిల సిబ్బందిని పైకి తరలించారు. అదే విధంగా ప్రధాన భవనంలోని ఐసీయూ, ఆర్ఐసీయూ విభాగాల్లో పనిచేసే సిబ్బందినికూడా కొత్త వారికే తరలించారు. ఎంత సర్దుబాటుచేసినా ఇంకా కొత్త వార్డుకు సిబ్బంది అవసరం ఉంది. ఆసుపత్రి పాలక వర్గాలు నిర్ణయించిన ప్రకారం ప్రతి పడకకు ఓ నర్సు మూడు షిఫ్టుల్లో కావాలి. సహాయకులుగా అదనపు సిబ్బంది అవసరం. సూపర్‌స్పెషాలిటీ విభాగాలతోపాటు, ఇతర ముఖ్య విభాగాల నుంచి ఒక్కో వైద్యుడు, మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించాలి. వీరందరినీ ఇక్కడే అట్టిపెట్టినా మిగతా వార్డులు, ఓపీల్లో కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మొత్తానికి అవసరమైన వైద్యసిబ్బందిని ఎంత త్వరగా నియమిస్తే అంత మెరుగైనే సేవలు రోగులకు అందుతాయి. లేదంటే మళ్లీ పాతకథే మొదలవుతుందనే విమర్శలు ఆసుపత్రి వైద్యుల నుంచే వ్యక్తమవుతుండడం గమనార్హం.

ఉద్యోగుల వివరాలు	
వైద్యులు	230
నర్సులు	450
సిబ్బంది	400
పారిశుద్ధ్య సిబ్బంది	250
సెక్యూరిటీ గార్డులు	90

అధికారుల జాబితా ప్రకారం సిబ్బంది అవసరం	
వైద్యులు	200
నర్సులు	250
సిబ్బంది	160
పారిశుద్ధ్యం	901
సెక్యూరిటీ	213

2008 నుంచి నియామకాల్లేవు

గాంధీలో వెయ్యి పడకల సామర్థ్యం ఉన్నప్పుడు వైద్యులతోపాటు అన్ని స్థాయిల సిబ్బంది 909 మందిని నియమించారు. ఆ తర్వాత 2008 వరకు ఏవైనా ఖాళీలు ఏర్పడితే భర్తీచేశారుగానీ, ఆ తర్వాత ఆ ప్రక్రియనే ఆపేశారు. ఎప్పుడో నియమించిన 909 ప్రభుత్వ ఉద్యోగుల్లో ఇప్పుడు కేవలం 581 మంది మాత్రమే ఉన్నారు. ఆ తర్వాత ఏ స్థాయి ఉద్యోగులు, సిబ్బంది అవసరమున్నా పొరుగు సేవల ద్వారానే నియమిస్తూ వస్తున్నారు. నర్సులు, నాలుగో తరగతి సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, సెక్యూరిటీ విభాగాల్లో పొరుగు సేవలను వినియోగించుకుంటున్నారు. కేవలం వెయ్యి పడకలకే 909 మంది సిబ్బందిని నియమించిన ప్రభుత్వం ప్రస్తుతం 2 వేల పడకలకుగాను భారీగానే వైద్యులు, ఉద్యోగ సిబ్బందిని నియమించాలిన విషయం సుస్పష్టం. ఆసుపత్రిలో చోరీలు, నమ్మించి నగలు అపహరించడాలు, ఇష్టారీతిన విధులు నిర్వహించడం తదితర సంఘటనలు చోటుచేసుకోవడంలో ఆంతర్యం ఏమంటే సరిపడా సిబ్బందిలేక, ఉన్నవారుకూడా బాధ్యతగా విధులు నిర్వహించని కారణంగా తలెత్తుతున్నాయనేది కాదనలేని సత్యం. వీటన్నింటినీ లోతుగా ఆలోచించిన ఆసుపత్రి యంత్రాంగం ఆ మేరక ఎంతమంది కావాలో నివేదికను రూపొందించి అందజేసింది.



65 పడకలతో ఏర్పాటు చేసిన ఐసీయూ వార్డు



ఓటీపీ రాకుండానే ఖాతా ఖాళీ!

- విదేశాల్లో కార్డుతో లావాదేవీలు నిర్వహించే అవకాశం లేకుండా ఉండేందుకు 'ఇంటర్నేషనల్' ఆప్షన్‌ను డిసేబుల్ చేయాలని జారీ సంస్థలకు ముందే చెప్పొచ్చు. అవసరమైనప్పుడు తీసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనూ దీన్ని డిసేబుల్ చేసుకొనే వీలుంది.

- సైబర్ మోసాల్లో కొత్త తరహా నేరం
- ఖాతాదారుడికి తెలియకుండా స్వాహా
- విదేశాల్లో లావాదేవీలతో ఎత్తుగడలు
- పోలీసులకు 10 రోజుల్లో 8 ఫిర్యాదులు

ఈనాడు, హైదరాబాద్

శ్రీనివాస్ ఓ ప్రముఖ సంస్థలో ఉన్నతోద్యోగి. ఆయన గతంలో ఓ బ్యాంకు క్రెడిట్‌కార్డును తీసుకున్నారు. ఆ కార్డు వాడకం పరిమితి రూ.2.6 లక్షలు. దాని నుంచి అప్పటికే సుమారు రూ.60 వేల వరకు ఆయన లావాదేవీలు నిర్వహించారు. అనూహ్యంగా శ్రీనివాస్ ప్రమేయం లేకుండానే అదే కార్డు ద్వారా రూ.2.6 లక్షల వరకు లావాదేవీలు జరిగినట్లు స్టేట్‌మెంట్ రావడంతో అవాక్కయ్యారు. ఓటీపీ రాకుండా లావాదేవీలు జరగడం.. కార్డులో ఉన్న నగదు కంటే మరో రూ.60 వేలు ఎక్కువగా కొనుగోళ్లు జరగడం ఆయన్ని విస్మయపరిచింది. బ్యాంకు నుంచి సరైన సమాధానం రాకపోవడంతో రాచకొండ పోలీసులను ఆశ్రయించారు. సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'డెబిట్ లేదా క్రెడిట్ కార్డులతో లావాదేవీలు నిర్వహిస్తే సాధారణంగా సంబంధిత ఖాతాదారుడికి వన్ టైం పాస్‌వర్డ్(ఓటీపీ) వస్తుంది. ఆ సంఖ్యను నమోదు చేస్తేనే లావాదేవీ పూర్తవుతుంది. ఆ సంఖ్య ఎలాగూ బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసి ఉన్న చరవాణికే వస్తుంది కాబట్టి ఇతరులకు తెలిసే అవకాశం లేదు. కార్డు పిన్ నంబర్‌తోపాటు ఓటీపీని ఇతరులకు చెప్పకపోతే మోసానికి గురయ్యే అవకాశం లేదు...' సైబర్ నేరాలకు సంబంధించి ఇప్పటి వరకు వినియోగదారులకు తెలిసింది ఇంత వరకే. కానీ తరచూ కొత్త తరహా మోసాలతో బురిడీ కొట్టిస్తున్న సైబర్ నేరగాళ్లు తాజాగా మరో ఎత్తుగడతో స్వాహా పర్వానికి తెర లేపారు. వినియోగదారుడి చరవాణికి ఓటీపీ రాకుండానే ఖాతా ఖాళీ చేసే వారి పన్నాగాలు కార్డుదారుల్లో కలవరం పుట్టిస్తున్నాయి.

మోసం ఎలా జరుగుతోందంటే..

సాధారణంగా కార్డు ద్వారా లావాదేవీ నిర్వహించాలంటే పాయింట్ ఆఫ్ సేల్(పీవోఎస్) యంత్రంలో కార్డును స్వైప్ చేయాల్సి ఉంటుంది. అలా స్వైప్ చేసిన తర్వాత పిన్ నంబర్‌ను ఎంటర్ చేయడంతో లావాదేవీ పూర్తవుతుంది. ఒకవేళ కార్డు లేకున్నా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడం ద్వారానూ లావాదేవీలను నిర్వహించవచ్చనే విషయం అందరికీ తెలిసిందే. ఈ తరహా లావాదేవీలతోనే నేరగాళ్లు స్వాహా పర్వానికి తెగబడుతున్నారు. కార్డు నంబరు, సీవీవీ నంబరు, కార్డు గడవు తేదీ.. తదితర వివరాలను తస్కరించి లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఈ వివరాలను నమోదు చేసి లావాదేవీ నిర్వహించినప్పుడూ కార్డుదారుడి చరవాణికి ఓటీపీ నంబరు వస్తుంది. ఆ నంబరు నమోదు చేస్తేనే లావాదేవీ పూర్తవుతుంది. ఇక్కడే కొన్ని లొసుగులను నేరగాళ్లు ఆసరాగా చేసుకొంటున్నారు. సాధారణంగా దేశంలో ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్ లావాదేవీ నిర్వహిస్తే ఇలా చరవాణికి ఓటీపీ వస్తుంది. ఇక్కడి కార్డు వివరాలతో విదేశాల నుంచి నిర్వహిస్తే ఓటీపీ వచ్చే అవకాశం లేనే లేదు. దీని ఆధారంగానే నేరగాళ్లు విదేశాల్లో ఈ పని చేస్తూ ఖాతా నుంచి నగదు కాజేస్తున్నారు. కార్డుదారుడి చెల్లింపుల చరిత్ర బాగున్నట్లయితే ఒక్కోసారి కార్డులో మిగిలి ఉన్న మొత్తం కంటే ఎక్కువగా కొనుగోళ్లు జరిపేందుకూ ఆయా బ్యాంకులు అనుమతిస్తాయి. శ్రీనివాస్ విషయంలోనూ ఇలాగే జరిగింది. ఇంచుమించు ఇదే తరహాలో గత పది రోజుల వ్యవధిలో 8 కేసులు నమోదయ్యాయని రాచకొండ పోలీసులు తెలిపారు.

డార్క్‌నెట్ సైట్లలో వివరాల అమ్మకం

విదేశాల్లో ఉండే నేరగాళ్లకు ఇక్కడి కార్డుల వివరాలు ఎలా అందుతున్నాయనే విషయం సైబర్‌క్రైమ్ పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. సాధారణంగా పెట్రోల్‌బంకుల్లో, రెస్టారెంట్లలో, షాపింగ్‌మాళ్లలో పనిచేసే కొంతమంది సిబ్బంది ఈ వివరాలను కాజేస్తున్నారు. ఒక్కోసారి కార్డును స్వైప్ చేసేటప్పుడు పీవోఎస్ యంత్రం లోపల ఉందనో, దూరంగా ఉందనో చెబుతున్నారు. కార్డును స్వైప్ చేసుకొస్తామని చెబుతూ పిన్ నంబరును తెలుసుకొంటున్నారు. కార్డు నంబరు, సీవీవీ నంబరు, ఎక్స్‌పైరీ తేదీ వివరాలు ఎలాగూ రాసి ఉంటాయి కాబట్టి పిన్ నంబరు ఒక్కటి తెలుసుకుంటే చాలు క్లోనింగ్ ప్రక్రియ ద్వారా కొత్తది సృష్టించేందుకు అవకాశమేర్పడుతుంది. అలా కొత్త కార్డులో నగదు కాజేస్తున్నారు. ఒకవేళ పిన్ నంబరు తెలుసుకోకున్నా.. కార్డునంబరు, సీవీవీ నంబరు, గడువు తేదీ తెలిసినా విదేశాల నుంచి అదే కార్డు వివరాలతో ఆన్‌లైన్‌లో లావాదేవీ నిర్వహించేందుకు ఎలాగూ అవకాశముంటుంది. తర్వాత ఆ వివరాలను డార్క్‌నెట్ సైట్లలో విక్రయానికి పెడుతున్నారు. విదేశీ ముఠాలు బిట్‌కాయిన్(ఊహాజనిత కరెన్సీ) రూపంలో కొంత చెల్లించి ఆ వివరాలను కొనుగోలు చేస్తున్నాయి.

స్వైపింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండండి

–రియాజుద్దీన్, సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్, రాచకొండ

క్రెడిట్, డెబిట్‌కార్డులను స్వైప్ చేసేటప్పుడు నిక్కచ్చిగా ఉండాలి. పీవోఎస్ యంత్రంలో స్వైప్ చేస్తామంటూ కార్డును లోపలికి తీసుకెళ్తామంటే అంగీకరించొద్దు. యంత్రాన్ని అక్కడికే తీసుకురావాలని స్పష్టంచేయాలి. అలా కుదరకపోతే యంత్రం ఉన్న చోటకే స్వయంగా వెళ్లాలి. ● కార్డుల పిన్ నంబర్లను తరచూ మార్చాలి. పెద్ద లావాదేవీ నిర్వహించిన ప్రతీసారి పిన్ నంబరు మార్చితే మరీ మంచిది. ● కొన్ని బ్యాంకులు సొంతంగా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకొన్నాయి. అలాంటి బ్యాంకుల నుంచి కార్డులు తీసుకోవడం ఉత్తమం.

రచనల ముద్రణకు రూ.8.50 లక్షల ఆర్థిక సహాయం

నారాయణగూడ, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2017-18 ఆర్థిక సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో రచనలు చేసిన 78మంది రచయితలకు గ్రంథముద్రణ ఆర్థికసహాయ పథకం కింద రూ.8.50లక్షలను ప్రకటించింది. ప్రేటా విశ్వవిద్యాలయం విస్తరణ సేవా విభాగం నుంచి రచయితలకు ఆర్థిక సహాయం అందజేస్తోంది. ఈ ఏడాదికిగాను హైదరాబాద్ నుంచి 25మందికి, రంగారెడ్డిలో 7, మెదక్ 8, కరీంనగర్ 3, నిజామాబాద్ 3, ఆదిలాబాద్ 7, వరంగల్ 10, ఖమ్మం 3, నల్గొండ 6, మహబూబ్‌నగర్ నుంచి ఆరుగురికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వర్సిటీ ప్రకటించింది. పూర్తి వివరాలకు రచయితలు 040-23231003 ఫోన్ నెంబరులో సంప్రదించాలని రిజిస్ట్రార్ ఆచార్య వి.సత్తిరెడ్డి పేర్కొన్నారు.

మళ్లీ వచ్చింది గగన విహారం



హైదరాబాద్ : సెలవు దొరికితే ఆటవిడుపు కోరుకునే నగర వాసులకు వారాంతంతో పాటు.. పంద్రాగస్టు పండగ వచ్చింది. వరుస సెలవుల్లో ఎలా ఉల్లాసంగా గడపాలా అని ఆలోచించే వారికి తెలంగాణ పర్యాటక శాఖ మళ్లీ జాయ్‌రైడ్‌ను అందుబాటులోకి తెచ్చింది. గగనం నుంచి నగరాన్ని చూసే అవకాశం కల్పిస్తోంది. ఈ నెల 15 వరకు హెలికాప్టర్ జాయ్‌రైడ్ అందుబాటులో ఉంటుంది. ఆకాశం నుంచి హుస్సేన్‌సాగర్‌లోని బుద్ధవిగ్రహం చూసి, బిర్లామందిర్‌ను చుట్టొచ్చి.. చార్మినార్ దాకా వెళ్లి పాతబస్తీని చూసిరావచ్చు. జలవిహార్‌కు చేరువలోని హెలిప్యాడ్‌కు వెళ్తే సరికొత్త అనుభూతులను అందివ్వడానికి ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయి.

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్తుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేధారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మ్‌నిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేద్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేద్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీఖ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేద్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేద్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petro-chemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka
2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab
3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank
4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia
5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata
6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton
7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus
8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak
9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146
10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha
11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt
12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million
13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the upcoming JK Tyre-FMSCI National racing championship?



a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th
15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India
16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



a) Uganda
b) Canada
c) Australia d) Israel
17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000
18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050
19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA
20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore
21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above
22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China
23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh
25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh
26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500
27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro
28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari
29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan
30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of sub-systems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)
31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka
33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon
34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace
35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway
36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40
37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15
38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above
39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa
40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండీ!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.



- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.

మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!



శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?

తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం



తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?

బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- మంగళపెల్లి కొమురయ్య, తొర్రూరు

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- ఎం. నాగభూషణం, మహబూబ్‌నగర్

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.

ఈతకెళ్తున్నారా.. అయితే ఒక్కమాట!

ఈతకు వెళ్లేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. లేకపోతే ప్రమాదాలు జరగొచ్చు. అందుకే ఈత సమయంలో ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో వివరంగా చదవండి...



బాలభారతం

ఆగస్టు సంచికలో

bb@ramojifoundation.org

Cell: 80085 51844

ఐదు తేడాలు కనుక్కోండి





జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్టు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- ఆర్. టీనా శ్రీభవిష్య, విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- బి. రాజేశ్వర్, పొన్కల్

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సంగారెడ్డి అర్బన్: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నానుద్దేశించి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ కుమార్ మాట్లాడుతూ.. ఏబీసీడీ వర్గీకరణపై అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో నాయకులు నాగిరెడ్డిపల్లి కృష్ణంరాజు, మొలప్ప, సుదర్శన్, పోచయ్య, చుక్కల నాగరాజు, ఆంజనేయులు, బాలయ్య, నటరాజ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కళాశాలల బంద్

సంగారెడ్డి అర్బన్: కళాశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఏబీవీపీ కమిటీ పిలుపు మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతమైందని ఆ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగమేశ్వర్ పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బోధనా రుసుములు, ఉపకార వేతనాల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, నవీన్‌రెడ్డి, అభిలాష్, శ్రీనివాస్, లక్ష్మి, భవాని, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న విద్యార్థులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘులు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
- ★ ఆయుష్ (ఉ. 6:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా చెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు — **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

Maa — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.


GEMINI — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO — ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, మధ్యాహ్నం: 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, సాయంత్రం: 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.

పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ

పత్తి సాగులో సమస్యగా మారి, దిగుబడులను ప్రభావితం చేస్తున్న చీడపీడలను గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చని దుగ్గొండి వ్యవసాయాధికారి దయాకర్ తెలిపారు. బీటీ పత్తి సాగులోకి వచ్చాక కాయతొలిచే పురుగుల ఉధృతి తగ్గి, రసం పీల్చే పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువైనందున వీటి నివారణకు పంటకాలంలో కనీసం 5-8 సార్లు పురుగు మందులను పిచికారి చేయాలి.

పచ్చదోమ: వీటి పిల్ల, తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి ఆకుల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకులు మొదట దోనెలుగా ముడుచుకొని లేత పసుపు రంగులోకి మారి అంచులు ఎర్రబడి క్రమేపి ఎండి రాలిపోతాయి. పైరు ఎదుగుదల క్షీణించి మొగ్గలురాక దిగుబడి తగ్గుతుంది. పైరు లేతదశ నుంచి పంట చివరి దశవరకు ఈ పురుగు ఆశిస్తుంది. ఆకులపై నూగు తక్కువ ఉన్న పత్తి రకాల్లో ఎక్కువగా ఆశిస్తుంది. వర్షపాతం, మబ్బులతో కూడుకున్న వాతావరణంలో ఈ పురుగు ఎక్కువగా వృద్ధి చెందుతుంది.



పురుగులు రసంపీల్చడంతో ముడుచుకున్న ఆకులు

నివారణ చర్యలు

★ పచ్చ దోమను తట్టుకునే నూగు ఎక్కువగా ఉన్న బీటీ వంగడాలను ఎంచుకొని సాగు చేయాలి.

★ ఇమిడాక్లోప్రిడ్ లేదా థయామిథాక్సామ్‌తో విత్తనశుద్ధి చేసి విత్తడం వల్ల 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు

★ నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి పెరుగుతుంది.

★ పత్తిలో అంతరపంటగా పెసర, మినుము, సోయాచిక్కుడు, అలసంద, వంటి పంటలను సాగు చేయడంవల్ల మిత్ర పురుగులు బాగా వృద్ధి చెంది కొంతమేర పచ్చదోమ నియంత్రణకు దోహదపడుతాయి.

★ తొలిదశలో రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతి పాటించాలి.

★ కాండానికి మందు పూత మూడు సార్లు అనగా 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోఫ్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో వాడాలి. కాండానికి మందు పూత పద్ధతి ద్వారా పచ్చదోమను ఎటువంటి పురుగు మందులు చల్లకుండా 70-80 రోజుల వరకు అదుపు చేయవచ్చు.

★ 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

★ పచ్చదోమకు ఎర పంటగా బెండను అక్కడక్కడ వేయాలి.

★ పత్తి పంట చుట్టూ జొన్నను రక్షణ పంటగా 2-3 వరుసలలో ఒత్తుగా వేయాలి.

★ మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, దుగ్గొండి

పెసర సాగులో యాజమాన్యం



చిత్త పురుగు తొలిచిన ఆకులు

వర్షాధారం కింద పెసర సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఒకటి, రెండు నీటి తడులను ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ సూచించారు.

పెసరకు 20-25 రోజులకు ఒక తడి ఇవ్వాలి. మళ్లీ 40-45 రోజులకు ఒకసారి తేలికపాటి తడులు అందించాలి. పెసరకు తామర పురుగు, చిత్త పురుగు, తెల్లదోమ ఆశించవచ్చు. ఒక్కోసారి పొగాకు లద్దెపురుగు ఆశించవచ్చు. చిత్తపురుగులు పైన ఉండే రెండు ఆకులను ఆశిస్తాయి. వీటి బెడద ఎక్కువగా ఉన్నప్పుడు నివారించకపోతే 80 శాతం మొక్కలు ఈ దశలోనే చనిపోతాయి. నివారణకు 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ఎసిఫేట్ పిచికారి చేయాలి.

★ తామర పురుగుల నివారణకు 1.5 మి.లీ., ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఈ పురుగులు తొలిదశలో లేత ఆకులపై వృద్ధి చెంది ఆకుల ఆడుగు నుండి రసాన్ని పీలుస్తాయి. వీటివల్ల ఆకుముడత వైరస్ వ్యాప్తి చెందుతుంది. తెల్లదోమ నివారణకు 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ పిచికారి చేయాలి. ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతే కాకుండా ఎల్లో మొజాయిక్ వైరస్ వ్యాధిని వ్యాపింపచేస్తాయి. పొగాకు లద్దెపురుగుల నివారణకు లింగాకర్షణ బుట్టలను ఉపయోగించాలి. ఎకరాకు ఎన్‌పివి 200 ఎల్.ఇ ద్రావణాన్ని సాయంకాలం పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (వ్యవసాయం)

పన్ను లెక్క... ఇక పక్కా!

- ఆస్తుల విస్తరణ ప్రకారం వడ్డింపు
- పారిశ్రామికవాడల పంచాయతీలకు మేలు

న్యూస్‌టుడే, జిన్నారం

జిల్లాలోని పంచాయతీల్లో పన్ను విధానంలో మౌలిక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గత విధానాల్ని పూర్తిగా మార్చివేసి కొత్తగా ఆస్తిపన్నుల లెక్కింపు ప్రక్రియను తెర పైకి తీసుకుని వస్తున్నారు. ఈ విధానం అమలైతే జిల్లాలోని పారిశ్రామికవాడల పంచాయతీలకు ఆదాయం గణనీయంగా పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నివాసాలు, వ్యాపార సముదాయాల పన్నుల లెక్క ఇక పక్కాగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఫలితంగా జిల్లాలో 475 పంచాయతీలకు మేలు జరగనుంది.

ఇదిగో ఇలా..

గతంలో నిర్ణయించిన ప్రకారం పన్నుల వసూలు జరుగుతుంది. ప్రజల ఆస్తిలో మార్పు వచ్చినా పన్నులో మాత్రం ఎటువంటి తేడా లేదు. కేవలం ఏడాదికి 5 శాతం పన్నును అధికం చేస్తూ.. వసూలు జరుగుతోంది. ఇది సరైన విధానం కాదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో సర్కారు మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇక్కడ మరో కీలక అంశం ఏమంటే... ఆస్తి పన్ను విధింపు, వసూలు ఆన్‌లైన్‌లోనే చేస్తారు. గృహాలు, పరిశ్రమలు, ఇతర విభాగాలకు కొలతలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న కొలతలను బట్టి ఆస్తి పన్నును కంప్యూటరీకరిస్తారు. ఇందులో రాజకీయ ప్రమేయం ఉండదు. పరిశ్రమ, లేదా గృహం ఏదైనా ఎటువంటి లోపాలు లేకుండా ఉన్న ఆస్తిని బట్టి పన్ను వసూలు చేస్తారు. దీంతో చిన్న గ్రామ పంచాయతీ మొదలుకొని రూ.కోట్లు ఆదాయం ఉన్న పారిశ్రామికవాడల ఆదాయం అమాంతం పెరుగుతుంది.

ఇష్టారాజ్యం చెల్లదిక

ఇప్పటిదాకా పంచాయతీల్లో పన్నుల వసూలు ఇష్టారాజ్యంగా ఉండేది. పరిశ్రమల యాజమాన్యాలను మచ్చిక చేసుకొని పన్నుల వసూలులో అనేక అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. రెండేళ్ల క్రితం మండలంలోని ఓ పంచాయతీ సర్పంచి భర్త ఓ పరిశ్రమ యజమానితో బేరసారాలకు దిగిన విషయం స్థానికులకు విదితమే. మేం ఎంత అనుకుంటే అంత పన్ను విధిస్తాం... మాతో బాగుంటే మీకు లాభం, మాకు మేలు జరుగుతుందని ఆయన వసూళ్లకు పాల్పడ్డారు. ఇటువంటి విధానం ఇంచుమించు అన్ని పంచాయతీల్లో జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు పంచాయతీ సిబ్బంది సైతం పరిశ్రమలకు తక్కువ పన్నులు విధించి నెల వారీ మామూళ్లు దండుకుంటారనే ప్రచారం ఉంది. ప్రస్తుత పన్నుల విధానం 2000 సంవత్సరంలో నిర్ణయించిన ప్రకారం చేస్తున్నారు. అప్పట్లో కూడా తప్పుల తడకగా వ్యవహారం నడిపారనే ఆరోపణలు ఉన్నాయి.

పారిశ్రామిక పంచాయతీల్లో...

పారిశ్రామిక పంచాయతీల్లో రూ. లక్షల్లో ఆదాయం పెరుగుతుందని అంటున్నారు. 2000 సంవత్సరంలో ఎంత పరిశ్రమ ఉందో దానికే పన్నులు వేస్తున్నారు. అప్పటికీ ఇప్పటికీ పరిశ్రమలు చాలా విస్తరించాయి. ప్రస్తుతం ఉన్న ఆస్తితో సంబంధం లేకుండా గతంలో జరిగిన నిర్ణయాన్నే అమలు చేస్తున్నారు. నిజానికి పరిశ్రమ విస్తరణతో పాటు దాని ఆస్తిని బట్టి పన్నుల విధింపు జరగాలి. ఎక్కడా అలా జరగడం లేదు. సాధారణంగా ఏటా ఏప్రిల్ నెల తరువాత పరిశ్రమల వారీగా ఎంత చెల్లించాలో నిర్ణయం చేస్తారు. ఇది పాత పద్ధతిలో ఉంటుంది. నిజానికి ఆ పరిశ్రమలో ఉన్న షెడ్లు, భవనాల వివరాలు పంచాయతీ పాలకవర్గాలకు, అధికారులకు తెలుసు. దాని ప్రకారం పన్ను చెల్లిస్తే మీకు చాలా పన్ను చెల్లించాల్సి వస్తుందని ముందస్తుగా తాఖీదులు ఇస్తారు. దీంతో పరిశ్రమల ప్రతినిధులు బేరసారాలకు వస్తారు. దీంతో పాత పద్ధతినే అమలు చేసి నూతన ఆస్తులలో కొంత డబ్బును తమ జేబుల్లో వేసుకునే అధికారులు చాలానే ఉన్నారు. ఇటువంటి అక్రమాలకు ఇక తావుండదని అంటున్నారు.




ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడ

రాజకీయ జోక్యం ఉండదు...

పన్నుల వసూలులో ఇప్పటిదాకా రాజకీయ జోక్యం ఉండేది. చిన్న గ్రామాల్లో ఇంటి పన్నులు వసూలు చేయకుండా అడ్డుకునే వారు. పన్నుల విధింపులోనూ జోక్యం ఉండేది. ఇప్పుడు తాజాగా కొలతలు చేసి దానికి అనుగుణంగా పన్నులను కంప్యూటరీకరించి ఆన్‌లైన్ చేస్తారు. దీంతో ఉన్నతాధికారులు సైతం పంచాయతీల వారీగా ఆస్తి వివరాలు, పన్నుల విధింపు, వసూలు, పెండింగ్ వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడ ఎవరి జోక్యం ఉండదు. కాబట్టి పంచాయతీల ఆదాయం చాలా వరకు పెరుగుతుందని ఫలితంగా అభివృద్ధి వేగవంతం అవుతుందని అంటున్నారు.



వావిలాలలో పన్నులపై సమీక్ష



సోలక్‌పల్లిలో పన్నులు వసూలు చేస్తున్న అధికారులు

అభివృద్ధికి తోడ్పాటు...: మమత నవీన్, ఖాజీపల్లి సర్పంచి

పంచాయతీలకు ఆదాయం పెరిగితే అభివృద్ధి పనులను చేయవచ్చు. ఎప్పుడో నిర్ణయించిన పన్నుల పద్ధతిని సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి పంచాయతీకి ఎంతో కొంత మాత్రం ఆదాయం పెరగటం ఖాయం.

మాకు ప్రగతి పనులు...: ఆనంద్‌రావు, పరిశ్రమల సంఘం కార్యదర్శి

పంచాయతీలకు ఆదాయం పెరగటం వల్ల పారిశ్రామికవాడల్లోనూ అభివృద్ధి పనులు చేయవచ్చు. పరిశ్రమలకు చట్టబద్ధంగా ఉన్న ఆస్తుల ప్రకారం చెల్లించాల్సిన పన్నుల విషయంలో ఎటువంటి అభ్యంతరం ఉండదు. మేము ఈ విధానానికి పూర్తి స్థాయిలో సహకరిస్తాం.

తాఖీదులు ఇచ్చి కార్యాచరణ...: మల్లారెడ్డి, ఈఓపీఆర్‌డీ

పరిశ్రమలకు, గృహాలకు తాఖీదులు ఇచ్చి కొత్తగా కొలతలు తీసుకుంటున్నాం. జిన్నారం మండలంలో ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. 30జీఓ ప్రకారం చర్యలు చేపట్టాం. కొలతలు చేసి ఖచ్చితంగా ఎంత ఆస్తి ఉందో గుర్తించి పన్నులు వసూలు చేస్తాం. ఫలితంగా ప్రతి పంచాయతీకి ఆదాయం పెరుగుతుంది.

నూతన కార్యవర్గం ఎన్నిక

సంగారెడ్డి మున్సిపాలిటీ: తెలంగాణ సర్వాశిక్షా అభియాన్ ఐకాస జిల్లా నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మధురనేని శేషాద్రి, ప్రధాన కార్యదర్శిగా రేచల్, ఉపాధ్యక్షులుగా మధు, సుధాకర్, లక్ష్మణ్, కోశాధికారిగా అనిల్‌చారి, సంయుక్త కార్యదర్శిగా రాజు, కార్యవర్గ సభ్యులుగా రాజు ఆశిష్‌రెడ్డి, హుస్సేన్, నాగరాజు, స్రవంతి, రమేష్; దత్తు, నర్సింలు, మహేష్‌లను ఎన్నుకున్నారు.

రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన జేసీ

సంగారెడ్డి మున్సిపాలిటీ: మండల కేంద్రమైన కందిలోని రేషన్ దుకాణాన్ని జిల్లా సంయుక్త పాలనాధికారి వాసం వెంకటేశ్వర్లు గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ఈ-పాస్ విధానం అమలును పరిశీలించారు. ఈ విధానం ద్వారా నిజమైన లబ్ధిదారులకు రేషన్ సరకులు అందుతాయని పేర్కొన్నారు. వినియోగదారులు వేలిముద్రలు వేసి తమ సరుకులు తీసుకోవాలని చెప్పారు. జేసీ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, ఉప తహసీల్దార్ సురేష్ కుమార్, డీలర్ యాదమ్మ ఉన్నారు.



కందిలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వెంకటేశ్వర్లు

కనుల పండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

జోగిపేట టౌన్, న్యూస్‌టుడే: అర్చకుల మంత్రోచ్ఛరణలు.. భక్తుల గోవింద నామస్మరణ.. అన్నమయ్య సంకీర్తనల నడుమ.. కలియుగ దైవం.. శ్రీనివాసుడి కల్యాణోత్సవాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం రాత్రి స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కనుల పండువగా నిర్వహించారు. వందాలది మంది భక్తులు వేడుకను తిలకించేందుకు కుటుంబ సమేతంగా తరలి వచ్చారు. తితిదే నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన స్వామివారి విగ్రహంతో పాటు శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. తితిదే అర్చకులు యజ్ఞం నిర్వహించి కల్యాణ ఘట్టానికి శ్రీకారం చుట్టారు. అమ్మవారికి, స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. స్వామివారి మాంగళ్య ధారణను భక్తులు కనులరా తిలకించి పులకించారు. అంతకు ముందు అన్నమాచార్య కళాకారుల బృందంతో భక్తి గీతాలను ఆలపించారు. కల్యాణోత్సవం నిర్వహించేందుకు వచ్చిన వారిని నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జోగిపేట నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ కేడెట్‌లు భక్తులకు సేవలందించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ కవితాసురేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ మాణిక్‌రెడ్డి, మాజీ డీసీసీబీ ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎదిరె విఠల్, మల్లికార్జున్ గుప్త, కౌన్సిలర్ సభ్యులు అల్లె శ్రీకాంత్, ప్రదీప్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంగజోగినాథ్, తితిదే కల్యాణోత్సవం ప్రాజెక్టు సూపరింటెండెంట్ హరినాథ్‌రాజు, ఏఈఈ చల్మానాయక్, టీటీడీ మేనేజర్లు సుకుమార్, ఉదయ్, గంజ్ వ్యాపారులు, పట్టణ వాసులు, భక్తులు పాల్గొన్నారు.



కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ: గ్రామ పంచాయతీలకు ఉన్న అధికారాలను టీఎస్ ఐఐసీకి అప్పగించాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరం మల్లేశం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

సహాయానికి దరఖాస్తు చేసుకోవాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ: జిల్లాలోని మదర్సాలు సర్వాశిక్షా అభియాన్ ద్వారా సహాయం కోసం, నాజిమ్స్‌కు ఈ నెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. మదర్సాలు సహాయం పొందాలంటే టీఎస్ సొసైటీలో సభ్యత్వం పొంది ఉండాలని పేర్కొన్నారు.